ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 29, ఆగస్టు 2026 16 పేజీలు





# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**ఊర్లకు తరలివచ్చిన సోదరీమణులు**

**ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లకు రాఖీలు కట్టిన మహిళలు**

సోదరీ సోదరీమణుల మధ్య ఆత్మీయ సంబంధాన్ని రక్షణకు ప్రతీక నిలిచే రాఖీ పండుగను శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సుదూర ప్రాంతాల నుంచి సైతం తరలివచ్చి తమ సోదరులకు రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. అలాగే పలు చోట్ల అధికారులు, రాజకీయ నాయకులకు మహిళలు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. ఖమ్మంలో కలెక్టర్ దివాకర టీఎస్‌కు, కొత్తగూడెం కలెక్టరేట్‌లో కలెక్టర్ అంకిత్‌కు అధికారులు, ఇతర మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయా కలెక్టర్లు ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సీఎస్‌లో...



సీఎస్‌లో...

# 22ఏ భూముల సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**22ఏ జాబితాలోని ప్రతి సర్వే నంబర్‌ను రికార్డులతో పక్కాగా క్రాస్‌చెక్ చేయాలి**





# ఆధ్యాత్మిక పట్టణంలో.. కల్తీ కాటేస్తోంది!

భద్రాచలంలో ఫుడ్ సేఫ్టీ దాడులు..
30 కిలోల సరుకులు డిస్కార్డ్

తినే తిండిలో కల్తీనా..!

ఎక్స్‌పైరీ సరుకులు.. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు..

ప్రజారోగ్యంతో చెలగాటం..

అధికారుల కొరడా

రామ భక్తులను వదలని కక్కుర్తి గాళ్లు..!

కిరాణా షాపులు.. హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ నిఘా..

15 దుకాణాల్లో తనిఖీలు..పలు అక్రమాలు వెలుగులోకి

**భద్రాచలం, ఆగస్టు 28(ప్రభాతవార్త) :** ప్రజలకు నాణ్యమైన ఆహారం అందాల్సింది పోయి.. కొందరు వ్యాపారులు నిబంధనలను గాలికొదిలేస్తు న్నారా..? కల్తీ, నాణ్యత లేని సరుకులతో ప్రజా రోగ్యంతో చెలగాట మాడుతున్నారా..? అన్న అనుమా నాలకు భద్రాచలం పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు బలం చేకూర్చాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మార్కెట్ ప్రాంతంలో అధికారులు చేపట్టిన తనిఖీల్లో పలు నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.



16 లో..





సీఎస్‌లో...

# పోలీసు ఉద్యోగాలకు ఉచిత కోచింగ్

**7,437 పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్..**

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ రోహిత్ రాజు**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:

సింగభూపాలెం చెరువుకట్ట పటిష్టతకు

# రూ.5 కోట్లు మంజూరు

**టెండర్ల ప్రక్రియ పూర్తి.. త్వరలో పనులు ప్రారంభం**

**జిల్లా రైతాంగ కన్నీటి కష్టాలు తీర్చే భాధ్యతను స్వీకరించా**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:
సింగభూపాలెం చెరువుకు అతిత్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా



సీఎస్‌లో...

నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలు**

**హాజరుకానున్న 668 మంది విద్యార్థులు**

**ఉదయం 7:00 గంటల నుంచి 8:30 గంటల వరకు మాత్రమే పరీక్షా హాలులోకి అనుమతి**

ఖమ్మం ఆగస్టు 28, ప్రభాతవార్త
ఖమ్మం జిల్లాలో ఆగస్టు 30న ఆదివారం నిర్వహించనున్న నీట్-పీజీ 2026 పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల్లో నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కొణిజర్ల మండలం తనికెళ్లలోని అయాన్ డిజిటల్ జోన్, లక్ష్య కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఒక కేంద్రం, ఖమ్మంలోని పాకబండ బజార్‌లోని స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో మరో కేంద్రాన్ని 2లో...

# నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 668 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష ఆగస్టు 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎన్‌పిడీసీఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో హెల్త్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని పోలీస్ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల పర్యవేక్షణ కోసం జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవం తంగా నిర్వహించాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను ఉదయం 7:00 గంటల నుంచి 8:30 గంటల వరకు మాత్రమే పరీక్షా హాలులోకి అనుమతి స్తామని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా కలర్ ప్రింట్ ఔట్ అడ్మిట్ కార్డుతో పాటు ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు, ఎం.బి.బి.ఎస్. పర్మనెంట్/ప్రొవిజనల్ మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలర్ జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్ అనుమతించబడవని స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షా నిబంధనలను తప్పని సరిగా పాటిస్తూ, ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.




## 30న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు

### ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హాజరు

**పాల్వంచ, ఆగస్టు 28 (ప్రభాతవార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నెల 30న పాల్వంచ పట్టణంలో జిల్లా స్థాయి ఎన్‌కరేజ్‌మెంట్ బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు యూనిటీ గోల్డ్స్ జిమ్ నిర్వాహకులు ఎం.డి.నూర్, ఎం.డి.జాకీర్,ఎం.డి.అమీర్ ఖాన్, ఎస్.కె.సల్మాన్ తెలిపారు. ఈ పోటీలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) రోహిత్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. శుక్రవారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పాల్వంచ ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్‌లో తొలిసారిగా జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, మాస్టర్స్ విభాగాల్లో మొత్తం తొమ్మిది వెయిట్ కేటగిరీల్లో పోటీలు జరుగనున్నాయని వివరించారు. ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, జిల్లా వ్యాప్తంగా ఉన్న జిమ్ నిర్వాహకులు, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు వయస్సు ధృవీకరణ కోసం ఆధార్ కార్డు వెంట తీసుకుని ఉదయం 8 గంటల లోపు ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్‌కు చేరుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు క్రీడాకారులు, క్రీడాభిమానులు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## నివాస ప్రాంతంలో సెల్ టవర్ ఏర్పాటు వ్యతిరేకంగా స్థానికుల పోరాటం

**పాల్వంచ, ఆగస్టు 28, ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని 36వ డివిజన్ గట్టాయిగూడెం ప్రాంతంలో నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయరాదని స్థానికులు గత ఆరు నెలలుగా చేపడుతున్న ఉద్యమం కొనసాగుతోంది. తమ ఆరోగ్యం, చిన్నారుల భవిష్యత్తు, నివాస ప్రాంత భద్రత దృష్ట్యా సెల్ టవర్ ఏర్పాటు నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ప్రజలు ఐక్యంగా నిలబడి తమ అభ్యంతరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు, వినతిపత్రాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు సమస్యను సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు. "సెల్ టవర్ వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది" అనే విషయం శాస్త్రీయంగా నిర్ధారించబడిన వాస్తవం కాదు. అందువల్ల వార్తలో స్థానికుల ఆందోళనలు, డిమాండ్లను మాత్రమే ప్రస్తావించే విధంగా ఈ కథనం రూపొందించబడింది.

# నీటి కొరత తీర్చేందుకు బోర్ల ఏర్పాటు చేయాలి




### జీఎంకు ఐఎన్‌టీయూసీ వినతి

**రుద్రంపూర్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

కార్మిక ప్రాంతాల్లో నీటి కొరతను తీర్చేందుకు అవసరమైన చోట్ల బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. రుద్రంపూర్, గౌతమ్‌పూర్, రామవరం ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాళ్లు, ఆర్‌సీఓఏ క్లబ్, సీఆర్ క్లబ్, సీఈఆర్ క్లబ్, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో నీటి కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. రామవరం కమ్యూనిటీ హాల్‌లో ఇప్పటికే ఏర్పాటు చేసిన బోర్‌కు మోటార్ బిగించాలని, రుద్రంపూర్ క్లబ్‌లకు, గౌతమ్‌పూర్ కమ్యూనిటీ హాల్‌కు, జయశంకర్ గ్రౌండ్‌లో బోర్లు ఏర్పాటు చేయాలని కోరారు. జయశంకర్ గ్రౌండ్‌లో డ్రైనేజీ నీటి సమస్య పరిష్కారానికి పైప్‌లైన్ ఏర్పాటు చేసి, వాకింగ్ ట్రాక్‌ను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై జీఎం సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రజాక్ తెలిపారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### రీజినల్ మేనేజర్ సాంబశివరావు

**మోతె, ఆగస్టు 28, ప్రభాత వార్త..**

.బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ రిజినల్ మేనేజర్ సాంబశివరావు సూచించారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ శాఖ అందుబాటులోకి రావడంతో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. ఖాతాల ప్రారంభం, నగదు లావాదేవీలు, రుణాలు, పొదుపు పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ తదితర సేవలను ప్రజలు వినియోగించుకోవచ్చన్నారు. రైతులు, వ్యాపారులు, మహిళలు, ఉద్యోగులు, యువతకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా శాఖల సంబంధిత అధికారులు అశోక్ కుమార్, ఎస్.ఉపేందర్, బి.శ్రీధర్, మోతె బ్రాంచ్ మేనేజర్ వి.మంగ్యా నాయక్, శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ అనురాధ, కార్యదర్శి ఇర్ఫాన్, ఉప సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు, వ్యాపారవేత్తలు, సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడిలో ఘనంగా చండీహోమం

### 17 మంది దంపతుల పాల్గొనిక - ప్రత్యేక పంచామృతాభిషేకం, అన్నప్రసాద వితరణ



**పాల్వంచ, ఆగస్టు 28, ప్రభాతవార్త**

శ్రావణ పౌర్ణమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురంలో వెలసిన శ్రీ కనకదుర్గ (పెద్దమ్మ తల్లి) దేవస్థానంలో శుక్రవారం చండీహోమాన్ని వైభవంగా నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎస్. రజనీ కుమారి ఆదేశాల మేరకు ఆలయ ఆవరణలోని యాగశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా వేదమంత్రాలు, మేళతాళాల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి యాగశాలకు తీసుకువచ్చి మండపారాధన, గణపతి పూజలు నిర్వహించారు. అనంతరం చండీహోమం నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగించారు. ఈ హోమంలో 17 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2,516 చెల్లించి పాల్గొన్నారు. హోమం అనంతరం అర్చకులు, వేదపండితులు భక్తులకు ఆశీర్వచనాలు అందించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి వైభవంగా పంచామృతాభిషేకం: శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పంచామృతాభిషేకం నిర్వహించారు. ముందుగా జన్మస్థలంలో ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి హారతి ఇచ్చారు. అనంతరం ఆలయంలోని మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం నిర్వహించి పంచహారతులు, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వికాస్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

***సూర్యాపేట రూరల్, ఆగష్టు 28(ప్రభాత్త వార్త ):***

సూర్యాపేట మండలపరిధిలోని రాయిని గూడెం లో స్థానిక వికాస్ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ ఫార్మా కంపనీ దివీస్ ల్యాబొరేటరీ లిమిటెడ్ వారు క్యాంపస్ నియామక ప్రక్రియ నిర్వహించారు. మూడు దఫాలుగా నిర్వహించిన ఈ ఎంపిక లో 40 మంది విద్యార్థులు పాల్గొనగా 10 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈ నియామక ప్రక్రియలో రాత పరీక్ష, సాంకేతిక ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించగా, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయవంతంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .జి. నీలమ్మ, ప్లేస్‌మెంట్ సెల్ ఇన్చార్జ్ డాక్టర్ ఆర్. రమేష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ జి. స్వరూపా రాణి, డాక్టర్ జి. నరసింహారావు. దివీస్ ల్యాబొరేటరీ హెచ్. ఆర్ . కె. రామక్రిష్ణ, పరిపాలనా అధికారి దేవులపల్లి వినయ్ కుమార్ ఎంపికైన విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్ ఉద్యోగ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సీడ్ మొక్కజొన్న కంపెనీలు.. రైతులను నిండా ముంచాయి..

**.!కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టిన మొక్కజొన్న రైతులు.**

**..నెలలు గడుస్తున్నా మొక్కజొన్న రైతులకు బకాయిలు చెల్లించలేదని ఆవేదన..**

**..కొణిజర్ల ఆగస్టు 28ప్రభాత వార్త:**






సీడ్ మొక్కజొన్న కంపెనీలు, వాటి అనుబంధ ఆర్గనైజర్ల మాయాజాలంతో రైతులను ఆర్థికంగా రైతులను నష్టపరిచారని, ప్రభుత్వం స్పందించి రైతులకు విత్తన కంపెనీల దగ్గర నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాచి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు ఖాసీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాకు సంబంధించిన ఆలపాటి నరసింహామూర్తి సాంబశివరాజు , పలు కంపెనీలకు సంబంధించిన వివిధ రకాల విత్తన మొక్కజొన్న జిల్లాలోని కొణిజర్ల, తదితర మండలాలకు చెందిన వేలాది మంది రైతులకు సాగు చేశారు. పంట చేతికి వచ్చా కపంట తీసుకెళ్ళిన విత్తన కంపెనీలు ఆరు నెలలు గడుస్తున్నా రైతులకు డబ్బులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే కల్పించుకొని రైతులకు విత్తన కంపెనీల నుంచి డబ్బు లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నిర్దేశించి ఖాసీం మాట్లాడుతూ మేల్-ఫిమేల్ మొక్కజొన్న రైతులకు రూ.2 లక్షల ఆదాయం ఆశ చూపి.. కోట్ల రూపాయల బకాయిలతో ఆర్గనైజర్ల చేతివాటం చూపి నిండా ముంచి మోసం చేశారని రైతుల నుండి పంట తీసుకపోయి ఆరు నెలలు కావస్తున్న ఇంతవరకూ ఆర్గనైజర్లు డబ్బులు చెల్లించలేదని వాపోయారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో గడిచిన సంవత్సరం వానాకాలంలో మేల్-ఫిమేల్ (విత్తన మొక్కజొన్న) మొక్కజొన్న రికార్డు స్థాయిలో సాగు చేసి పండిచారు. వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు సింగరేణి మండలాల్లో కలిపి 35 వేల నుంచి 40 వేల ఎకరాల వరకు హైబ్రిడ్ మొక్కజొన్న సాగు సీడ్ కంపెనీల అంచనాలు చెబుతున్నాయి. తెలంగాణ దేశంలోనే హైబ్రిడ్ విత్తనాల ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా పేరుగాంచడంతో ఈ ప్రాంత రైతులు పెద్ద ఎత్తున ఈ సాగు వైపు మొగ్గు చూపారు అత్యధికంగా సుమారు15 వేల ఎకరాలు వైరా మండలంలో 10 వేల ఎకరాలు ఏన్కూరు మండలంలో 7 వేల ఎకరాలు వరకిసాగు జరిగినట్లు తెలుస్తోంది. మిగిలిన జూలూరుపాడు సింగరేణి మండలాల్లో కూడా వేల ఎకరాల్లో ఈ పంట సాగైంది సాగైతుందని పేర్కొన్నారు ఒక ఎకరానికి రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు రేయ్ అనక శారీరకంగా కష్టపడితే దిగుబడి బాగా వస్తే రూ.1.50 లక్షల వరికి రావచ్చని పేర్కొన్నారు ఆదాయం వస్తుందని ఆర్గనైజర్లు, సీడ్ కంపెనీల ప్రతినిధులు రెండు లక్షల రూపాయలు వరకు ఆదాయం వస్తుందని మాయ మాటలు చెప్పితే రైతులు ఆశతో పంటలు వేస్తే ఎకరంకు 20 కింటాల నుంచి 40 కింటాల దిగుబడి వస్తుందని ఈ ఆశతో రైతులు అప్పులు చేసి, భూములు కౌలుకు తీసుకుని కూడా సాగు చేస్తున్నారని. పంట దిగుబడి అయిన 15 రోజులకే డబ్బులు మొత్తం మీ అకౌంట్లో లెక్కతో వేస్తామని చెప్పి కూడా ఇప్పటికీ ఆరు నెలలు కావస్తుందని డబ్బులు అడిగితే అనేక కొర్రీలు పెడుతున్నారని ఆవేదనగా వ్యక్తం చేస్తున్నారు మొక్కజొన్న ఆర్గనైజర్లు మీ విత్తనం ఫెయిల్ అయిందని డిఎన్ఏ ట్రస్టుల్లో ఫెయిల్ అయిందని రకరకాల అబద్ధాలు చెప్పి. ఆడ లేక మద్యలో ఓడన్నట్లుగా అబద్ధాలు చెప్పి తప్పించుకుంటున్నాడని ప్రభుత్వం వాళ్ల పైన చర్య తీసుకోవాలని పేర్కొన్నారు రైతులు కు రైతులకు బకాయిలు ఇచ్చేటట్లుగా ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు కలగజేసుకోవాలని కోరుతున్నాము పంటను కంపెనీలకు అప్పగించినప్పటికీ డబ్బులు చెల్లించకుండా ఆర్గనైజర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు అని పేర్కొన్నారు. ఆర్గనైజర్లు పంటను పూర్తిగా తీసుకుని, నాణ్యత పేరుతో కోతలు విధించడం, బిల్లులు ఇవ్వకపోవడం, చెల్లింపులు వాయిదా వేయడం వంటి చర్యలతో ఇబ్బందులు పెడుతున్నార ఆరో పించారు దీంతో అనేక మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము రైతులను మోసం చేసిన ఆర్గనైజర్లు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారువారు కోరుతున్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందచేశారు. ధర్నాలు పాల్గొన్న రైతులు తెల్లబోయిన బాబు ఆవుల శ్రీనివాసరావు మోదుగు స్వామి కెమెరా ఏను తెల్లబోయిన గురవయ్య బాణోత్ బద్య భూక్య శివ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం వాయిదా.



**అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు28:**

సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడింది.షెడ్యూల్ ప్రకారం నేడు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,సీతక్క ముఖ్య అతిథులుగా మారెళ్ళపాడు ప్రారంభోత్సవం చేయటానికి అన్ని ఏర్పాట్లు స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్వీయ పర్యవేక్షణ లో అధికార యంత్రాంగం పూర్తి చేశారు.కానీ మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం వద్ద వాతావరణ పరిస్థితుల,సాంకేతిక సమస్యల నేపథ్యంలో మోటార్ల వద్ద పనులు పూర్తిగా లేదు,అధికారులు అహర్నిశలు కష్టపడుతున్నా, నిర్దేశిత గడువుకి పనులు పూర్తి కాకపోవటంతో నేటి ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడింది.ఈ నేపథ్యంలో పనులు రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయని త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వనభోజనాలకు ఏర్పాట్లు

## సెప్టెంబర్ 3న వనభోజన మహోత్సవం..

## 6న ముత్యాలమ్మ తల్లి బోనాలు

**కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో వనభోజన మహోత్సవం, గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించేం దుకు గ్రామ పెద్దలు ఏర్పా ట్లు ప్రారంభించారు.ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దలు సమావేశమై కార్యక్రమాల నిర్వహణ, ఏర్పాట్లు,బాధ్యతలపై శుక్రవారం చర్చించారు. వచ్చే నెల 3న వనభోజన మహోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించగా,ఇందు కోసం నల్లమోతు రామకృష్ణ మామిడి తోటను వేదికగా ఖరారు చేశారు. వనభోజనాలకు హాజరయ్యే గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్, కుర్చీలు, టేబుల్స్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.అలాగే ఊరేగింపు కోసం డీజే ఏర్పాటు చేయనున్నట్లు సమావేశంలో చర్చించారు. అదే విధంగా 6న గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.రెండు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఎవరెవరు ఏయే బాధ్యతలు చేపట్టాలనే అంశాలపై గ్రామ పెద్దలు చర్చించి కార్యాచరణ రూపొందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. వనభోజన మహోత్సవం, ముత్యాల మ్మ తల్లి బోనాలు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా నిర్వహించాలని కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్పంచ్ లకావత్ సునీత, ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బొల్లు వెంకటేశ్వర్లు,పుచ్చకాయల వెంకటేశ్వర్లు,నల్లమోతు రవి, నల్లమోతు వెంకటనర్సయ్య, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు,పుచ్చకాయల వీరనారాయణ, పుచ్చకాయల కోటయ్య, ఎముకపాటి హనుమంతు, నాగయ్య, బొల్లు జనార్దన్, నల్లమోతు బసవయ్య, దిరిశాల లక్ష్మయ్య, వంకాయలపాటి ప్రసాద్, నల్లమోతు నగేష్, మురళి, అంగడాల నరేష్,కంపసాటి సురేష్, ఎర్రబోయిన నర్సయ్య, శెట్టి సంతోషారావు,గోకర ఉపేందర్, శ్రీను, పెరుగు రాము,సింగం రామకృష్ణ, శీలం చందు, పొట్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోదర సోదరీమణుల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీక

**తల్లాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**





సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అన్నారు. రక్షాబంధన్ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని తన నివాసంలో సోదరితో కలిసి రాఖీ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోదరి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కేవలం సోదరుడు-సోదరి మధ్య బంధానికి మాత్రమే కాకుండా కుటుంబంలో ప్రేమ, విశ్వాసం, పరస్పర గౌరవం, బాధ్యతలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సోదర సోదరీమణుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు రక్షాబంధన్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ విలువలను కాపాడుతూ, ఆప్యాయతలు, అనురాగాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. రాఖీ పండుగ సందర్భంగా సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.








# కన్నీటి వీడ్కోలులో.. అండగా ఎమ్మెల్యే

**సరళ పార్థివదేహానికి తెల్లం వెంకట్రావు నివాళి**
**కుటుంబాన్ని ఓదార్చి..**
**మనోధైర్యం నింపిన ఎమ్మెల్యే**
**- తరలివచ్చిన పట్టణ ప్రముఖులు, నాయకులు**

భద్రాచలం క్రైమ్, ఆగస్టు 28(ప్రభాతవార్త):

ఆప్తురాలి మృతితో విషాదంలో మునిగిన కుటుంబానికి తామున్నామంటూ పలువురు ప్రముఖులు అండగా నిలిచారు. భద్రాచలం-చర్ల రోడ్డులో అనిల్‌రెడ్డి సతీమణి శ్రీమతి సరళ మృతి చెందగా, ఆమె పార్థివదేహానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సరళ మృతికి పలువురి సంతాపంసరళ మృతి విషయం తెలుసుకున్న భద్రాచలం పట్టణంలోని ప్రముఖులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆమె భౌతికదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంఘీభావాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, 13వ వార్డు సభ్యులు తాటి ఉదయ్, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, తదితరులు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. సరళ ఆత్మకు శాంతి చేకూరాలని, విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని పలువురు ప్రార్థించారు.



## అనారోగ్య బాధితుడికి రూ.10 వేల ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న వేపలగడ్డ గ్రామానికి చెందిన కణితి రామకృష్ణ కుటుంబ సభ్యులకు బట్టా మల్లయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు, స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామపంచాయతీకి చెందిన కణితి రామకృష్ణ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు అయ్యే ఖర్చులను భరించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో దాతలను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న బట్టా మల్లయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బట్టా విజయ్ గాంధీ, స్థానిక సర్పంచ్ బొల్లి నిరోష స్పందించి రామకృష్ణ చికిత్స కోసం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందించిన ట్రస్టు నిర్వాహకులు, సర్పంచ్‌కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## డీఆర్ఓ మంగీలాల్ మృతి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

వికారాబాద్ జిల్లాలో డీఆర్ఓగా పనిచేస్తూ దీర్ఘకాలిక సెలవులో ఉన్న మాళోత్ మంగీలాల్ (48) గురువారం సాయంత్రం ఖమ్మంలోని స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలానికి చెందిన ఆయన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తహసీల్దార్‌గా సేవలందించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఆయన మృతికి ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌తో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు, నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## సోదరికి రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 28 ప్రభాతవార్త:



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన ఈ పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎంపీపీ భూక్య సోనా తన సోదరుల ను రాఖీ కట్టి తన అన్న దగ్గర దీవెనలు తీసుకొని తమ్ముడికి దీవెనలు అందించారు. అందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రాఖీ పౌర్ణమి వేడుకలతో గ్రామాల్లో సందడి

**మండల వ్యాప్తంగా పుట్టింటికి చేరుకున్న ఆడబిడ్డలు**

బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:



రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. పుట్టింటికి చేరుకున్న ఆడబిడ్డలతో గ్రామాల్లో పండుగ కళ సంతరించుకుంది. అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా అక్కాచెల్లెళ్లు తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అన్నదమ్ములు సైతం తమ సోదరీమణులకు బహుమతులు అందజేసి ఆప్యాయతను చాటుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో రాఖీ కట్టించుకున్న అనంతరం పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లోని ఇళ్లన్నీ బంధుమిత్రుల రాకపోకలతో కళకళలాడాయి. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతను చాటే రాఖీ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.

# బంగారం మైనింగ్ లో హట్టి సింగరేణి జతకట్టాలి

**భవిష్యత్తు ప్రాజెక్టుల్లో జాయింట్ వెంచర్ గా కలిసి పని చేయడానికి పరిశీలన చేయాలి**
**సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశ నిర్దేశం**
**బంగారం శుద్ధి కేంద్రం పరిశీలన, హట్టి, యుటీ బంగారు గనులలో పర్యటన**

కొత్తగూడెం, ఆగష్టు 28 ప్రభాతవార్త:

బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.



**ఆర్థిక భద్రతలో బంగారం కీలకం**

దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి-సింగరేణి భాగస్వామ్యంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు.

**యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్**

వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యావ్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు. అనంతరం యుటీ భూ గర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలించారు. భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్నూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా చాంద్ పాషా

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 28:



అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శిగా మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన చాంద్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల్లో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన యువతకు నిరుద్యోగ భృతి అందించాలని, రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో పాటు జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనారిటీ నాయకుడు తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన నామ నాగేశ్వరరావు

**ఖమ్మం టౌన్ ఆగస్టు 28:(ప్రభాత వార్త)**



బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనార్టీ మాజీ అధ్యక్షులు, మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు పరామర్శించారు. తాజుద్దీన్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తాజుద్దీన్ మృతి ఎలా సంభవించిందనే వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తాగిద్దీన్ మృతి చెందిన సమయంలోతాను ఢిల్లీలో ఉండటం వల్ల తాజుద్దీన్ ని కడసారి చూడలేకపోయానని నామ నాగేశ్వరరావు బాధను వ్యక్తం చేశారు. తాజుద్దీన్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడిన నామ నాగేశ్వరరావు పిల్లల చదువుల గురించి ఆరా తీశారు. తాజుద్దీన్ కుమారుడు హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ చదువుతున్న విషయం తెలుసుకుని, అతని చదువులు పూర్తయ్యే వరకు అవసరమైన సహకారం అందిస్తానని, ఉద్యోగం సంపాదించే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఏ అవసరం వచ్చినా, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తనకు నేరుగా ఫోన్ చేయాలని సూచిస్తూ వారికి ధైర్యం చెప్పారు. తాజుద్దీన్ పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన నాయకుడని నామ నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఏ మూలన బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ నాయకులకు అవమానం జరిగినా, పార్టీని ఉద్దేశించి ఎవరైనా విమర్శలు చేసినా వెంటనే స్పందించే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా తన సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు ఆసుపత్రి సేవలు, వైద్య సహాయం తో పాటు ఏ చిన్న అవసరం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేసే వ్యక్తిగా తాజుద్దీన్ మంచి పేరు సంపాదించుకున్నాడని అన్నారు. తాను నమ్ముకున్న పార్టీ కోసం, ప్రజల కోసం నిబద్ధతతో సేవలందించిన తాజుద్దీన్ కోల్పోవడం తీవ్రంగా భావించిందన్నారు. తాజుద్దీన్ మృతి బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే కాకుండా, ముఖ్యంగా ఖమ్మం నియోజకవర్గానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ తరఫున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బుల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, సద్దాం, రసూల్, ఫిరోజ్, భోజన రామ్మోహన్రావు, తాజ్, షేక్, షకీనా తదితరులు పాల్గొన్నారు.




## పోలీసు సోదరులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు

**జనగామ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :**




రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్‌సిబ్బందికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. జనగామ బస్టాండ్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వద్ద విధుల్లోఉన్న పోలీసులను కలిసి రాఖీలుకట్టి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ ప్రజలరక్షణ కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా 24గంటలూ విధులు నిర్వహిస్తున్న పోలీస్‌సోదరులకు రాఖీకట్టడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పోలీసులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది సైతం సుమకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రేమానురాగాల మధ్య రాఖీపౌర్ణమి వేడుకలు

**బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలు బచ్చన్నపేట మండలవ్యాప్తంగా శుక్రవారం ప్రేమానురాగాల మధ్య ఘనంగా జరిగాయి. రాఖీ పండుగ సందర్భంగా ప్రతిఇంటా ఆడపడుచుల సందడి నెలకొంది. అక్కాచెల్లెళ్లు తమఅన్నదమ్ములకు రాఖీలుకట్టి, వారి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను ఆకాంక్షించారు. రాఖీకట్టిన అనంతరం అన్నదమ్ములు తమ సోదరీమణులకు కానుకలు అందించి జీవితాంతం అండగా ఉంటామని భరోసాఇచ్చారు. దీంతో గ్రామాల్లోని ప్రతిఇంటా పండుగ వాతావరణం నెలకొంది. ఉద్యోగ, వ్యాపార, ఇతరపనుల నిమిత్తం దూరప్రాంతాల్లో ఉన్న అన్నదమ్ములు సైతం స్వగ్రామాలకు చేరుకుని తమ సోదరీమణులతో రాఖీపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్లు, దుకాణాలు, మార్కెట్ ప్రాంతాల్లో రాఖీలు, పూలు, స్వీట్లు, బహుమతుల విక్రయాలు జోరుగా సాగాయి. చిన్నారుల నుంచి పెద్దలవరకు ఉత్సాహంగా రాఖీపండుగను జరుపుకున్నారు. రక్తసంబంధానికే పరిమితం కాకుండా ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి ప్రతిఒక్కరి జీవితంలో సోదరసోదరీ బంధం విలువను మరోసారి చాటిచెప్పింది.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**నర్మెట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

నర్మెట మండలప్రజలు శుక్రవారం రాఖీపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకోవడంతో గ్రామాలన్నీ సందడిగా మారాయి. సోదరులకు రాఖీలు కట్టిన ఆడపడుచులకు సోదరులు ఘనంగా కట్నకానుకలు అందించారు. రాఖీపౌర్ణమి సందర్భంగా మండలకేంద్రంలోని షాపులు సందడిగా మారాయి, ముఖ్యంగా మిఠాయికొట్టులు, రాఖీలు విక్రయించే షాపులతో మండలకేంద్రం చౌరస్తాగ్రామాలలోని ప్రధాన కుడళ్లు రద్దీగామారాయి.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**తరిగొప్పుల, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలవ్యాప్తంగా రాఖీపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని అన్నిగ్రామాలలో అన్నాచెల్లెళ్ల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుండే సోదరీమణులు కొత్తబట్టలు ధరించి పూజాసామాగ్రితో సోదరులకు రాఖీ కట్టేందుకు సిద్ధమయ్యారు. అన్నదమ్ములకు హారతిఇచ్చి, నుదుటన తిలకందిద్ది, రాఖీ కట్టి నోరు తీపిచేశారు. సోదరీమణులక్షేమం కోసం అండగా ఉంటామని సోదరులు మాట ఇచ్చారు. దూరప్రాంతాలలో ఉన్నమహిళలు తమ పుట్టింటికి చేరుకోవడంతో గ్రామాలలో సందడి నెలకొంది. బస్టాండ్ ప్రాంతంలో రద్దీనెలకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాఖీపండుగ కేవలం పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు నిదర్శనమని తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో రాఖీ సంబరాలు

**తరిగొప్పుల, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గూగులోత్ శ్రీదేవి ఆధ్వర్యంలో రాఖీఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి పోలీస్ సిబ్బందికి జర్నలిస్టులకు, రాఖీలుకట్టి సోదరభావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ పోలీసు, జర్నలిస్టు బంధం అన్నాచెల్లెళ్ల బంధం లాంటిదని, సమాజంలో శాంతిభద్రతలు, నిజనిర్ధారణ కోసం ఇద్దరూకలిసి పనిచేయాలన్నారు. జర్నలిస్టులు మాట్లాడుతూ తమకు రాఖీకట్టి ఆత్మీయతను చాటుకున్న ఎస్ఐ శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా పోలీస్‌అధికారిగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆమెచేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అనంతరం జర్నలిస్టులు ఎస్ఐ శ్రీదేవికి పూలు, మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, జర్నలిస్టులు పాల్గొన్నారు.




## బిషప్ విజయపాల్‌రెడ్డికి ఘన స్వాగతం

**జనగామ, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



జనగామ సెయింట్ పీటర్ అండ్ పాల్‌రోమన్ క్యాథలిక్ చర్చిపండుగ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వరంగల్ బిషప్ దుగ్గెంపూడి విజయపాల్ రెడ్డి జనగామకు విచ్చేయగా చర్చిఫాదర్ ఎన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్యాథలిక్ చర్చికౌన్సిల్ సభ్యులు అల్లంశ్యామ్, కొమ్మారెడ్డి మర్రెడ్డి, పెద్దోజు జగదీష్, పోతిరెడ్డి సెలెస్టిన్, పోలిశెట్టి జోసెఫ్, ఏరువ సుధా, గ్రేస్‌పాక్యం తదితరులు బిషప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిషప్ విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ రోమన్ క్యాథలిక్ చర్చి 1983లో స్థాపించబడిందని, అనంతరం 1920లో పునరుద్ధరణ జరిగిందని తెలిపారు. గతంలో నాలుగు కుటుంబాలతో ప్రారంభమైన చర్చి నేడు సుమారు 400 కుటుంబాలతో అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు. సంఘస్తులవిశ్వాసం, ఐక్యతవల్లే ఈస్థాయిలో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. చర్చిపండుగ సందర్భంగా పది మంది పిల్లలకు దివ్యప్రసాదం అందజేశారు. రాఖీపౌర్ణమి సందర్భంగా చిన్నారులు, పెద్దలకు బిషప్ విజయపాల్‌రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘస్తులు జానేస్‌రెడ్డి, రాయపరెడ్డి, డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆంథోనిరెడ్డి, జై మోహన్, కొత్త స్వామిదాస్, వట్టి అనిల్, బెంజిగర్ జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాల మధ్య రాఖీ పండుగ

**కొడకండ్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



కొడకండ్ల మండలవ్యాప్తంగా శుక్రవారం అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగానిలిచే రాఖీపండుగను వారి ప్రేమాను రాగాల మధ్య సంతోషంగా జరుపుకున్నారు. యజ్ఞోపవీతం ఆచారం ఉన్న వారు సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలమధ్య పాత యజ్ఞోపవీతాల స్థానంలో కొత్తవి మార్చుకున్నారు. మండల కేంద్రంలోని మార్కండేయ భవన్లో పద్మశాలి కులస్థులు సామూహికంగా నూతన యజ్ఞోపవీత ధారణ చేశారు. అంతేకాకుండా శ్రావణమాస శుక్రవారం కావడంతో 21వ తేదీన వీలుకాని మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు.




## ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవి కిరణ్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:



ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవి కిరణ్ నియమితులయ్యారు. 2008 నుచి సీపీఐ పార్టీ లో చేరిన నుడి 24వ డివిజన్ లో సీపీఐ పార్టీ ని బలపేతం చేసుతూ కార్యకర్తగా పని చేస్తు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించుకుంటూ సీపీఐ పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివ రావు ఆశీష్షులతో సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్కె సాబీర్ పాష నాయకత్వంలో పనిచేస్తూన్నా తనకు ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూ్నననేనీ సాంబశివరావుకి, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, తనను ఎంతగానో సీపీఐ పార్టీ లో షపోటుచేసిన క్రిస్టోఫర్ కి, గట్టయ్య కి, ధనలక్షి మ్రకి, 24 వ డివిజన్ సీపీఐ నాయకులకు స్నేహతులకు ప్రజలకు, యూత్ నాయకుల హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.మండలంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువుకు ఈబకాయిల సమస్య తీవ్ర ఆటంకంగా మారిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండివైఖరి అవలంబిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇక్కడ దీక్షలు చేయడం మానేసి ఢిల్లీలో దీక్షలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సుమారు రూ.1,500 కోట్లు విడుదల చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు.బీజేపీ నేతలు “ఫీజు బకాయి బీజేపీ లడాయి“ అంటూ ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ,గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ..ఈ మూడు పార్టీలు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల విద్యార్థుల సమస్యలను నిరక్ష ్యం చేస్తున్నాయని ఆరోపించారు.బహుజనులు ఉన్నత విద్యను అభ్యసించడం ఈ పార్టీలకు ఇష్టం లేదని,విద్యను బహుజనులకు దూరం చేయడమే వాటి లక్ష ్యంగా కనిపిస్తోందని విమర్శించారు.బహుజన విద్యార్థుల విద్యా హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని యెర్రా కామేష్ పిలుపునిచ్చారు.ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని,లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన జేబీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, సోనూ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రవక్త బోధనలు జగతికి మార్గదర్శకాలు

### సౌభ్రాతృత్వ భావనతోనే శాంతి సౌభాగ్యాలు

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

మహమ్మద్ ప్రవక్త బోధనలు జగతికి మార్గదర్శకాలని, సమసమాజ స్థాపనకు ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం ఖిమిలాద్ ఉన్ నబీఖి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని మసీద్ కమిటీలు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పాతడిపో సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు భారీ శాంతి ర్యాలీ




నిర్వహించారు. అనంతరం మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కూనంనేని పాల్గొని ప్రసంగించారు. మానవత్వ విలువల పరిరక్షణే పరమ ధర్మమని, సమస్త మానవాళి క్షేమం కోసమే ప్రవక్త జీవన గమనం సాగిందని ఆయన గుర్తుచేశారు. కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను పారద్రోలి పరస్పర విశ్వాసంతో జీవించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మతసామరస్య పరిపుష్టికి ప్రవక్త సందేశాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గాన్ని అనుసరిస్తూ సోదరభావాన్ని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ పాల్గొనిమాట్లాడారు. ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మైనార్టీ నాయకులు షమ్మీద్దీన్, జాఫర్ ఖురేషి, సిరాజ్ భాయ్, హాజీ రంజాన్ ఖాన్, అన్వర్ పాషా, దస్తగిరి టీచర్, ఖాజా బాబా, తాజాద్దీన్, యకూబ్ ఖాద్రి, బాబుజని ఖాన్, అబ్దుల్లా, ఎండీ జమాల్, ఖమర్, జుబేద్ ఆలం, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ

### సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఆగస్టు 28 ప్రభాతవార్త:



అనుబంధాలకు, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ మన సమాజంలో విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెంలోని ఆయన నివాసంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల మహిళా ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ సభ్యులు ఆయనను కలిసి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. శ్రావణమాసంలో వచ్చే ఈ పండుగ మానవ సంబంధాలను, కుటుంబ విలువలను గుర్తుచేస్తుందన్నారు. బాధ్యతల నిర్వహణలో ఎంత దూరంలో ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే గొప్ప సంస్కృతి మన దేశంలో ఉందని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యత వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షి ంచారు. తనకు రాఖీ కట్టి ఆశీస్సులు అందించిన బ్రహ్మకుమారీస్ సభ్యులకు, మహిళా సమాఖ్య నాయకురాళ్లకు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## 18 ఎకరాల్లో సమగ్ర క్రీడా ప్రాంగణం

### కొత్తగూడెం క్రీడలకు కొత్త దిశ: ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, ఆగస్టు 28 ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లతో నిర్వహించిన స్పోర్ట్స్ రివ్యూ మీటింగ్‌లో క్రీడాకారుల సమస్యలు, మౌలిక వసతులపై చర్చించారు. బృందావనం ప్రాంతం సమీపంలో సుమారు 18 ఎకరాల్లో సమగ్ర క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రధానంగా ప్రతిపాదించారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడలకు అవసరమైన సౌకర్యాలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తే స్థానిక క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి శిక్షణ, మౌలిక వసతులు, పోటీలకు అవసరమైన సహకారం అందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో కొత్తగూడెం క్రీడాకారులు రాణించేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటుతో నియోజకవర్గ యువతకు నాణ్యమైన శిక్షణ అందుబాటులోకి వస్తుందని క్రీడా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.



# సోదరభావానికి, రక్షణకు రాఖీ ప్రతీక

### మహిళల హక్కుల పరిరక్షణకు కట్టుబడాలి

### సమాజ వికాసంలో స్త్రీల పాత్ర కీలకం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

లక్ష్మీ మ్రదేవిపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:

సమాజంలో సోదరభావాన్ని, పరస్పర రక్షణ భావనను పెంపొందించేందుకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం, శ్రీనగర్ కాలనీలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులు ఆయనకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం జరిగిన కార్యక్రమంలో సాబీర్ పాషా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో, కుటుంబ వికాసంలో మహిళలు పోషిస్తున్న పాత్ర అమోఘమైనదన్నారు. స్త్రీలకు సమాన అవకాశాలు, రక్షణ కల్పించినప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేటికీ సమాజంలో మహిళలు అనేక రూపాల్లో ఎదుర్కొం టున్న సమస్యలపై ప్రజా సంఘాలు, మహిళా లోకం సమష్టిగా గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల హక్కుల పరిరక్షణకు, వారి ఆత్మగౌరవ పోరాటాలకు సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మహిళాసమాఖ్య సభ్యులు సౌజన్య, రత్నకుమారి, ధనలక్షి మ్ర, మేదిని లక్షి మ్ర, కైసర్, షాహీమ్, షమీమ్ పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





మధిర ఆగస్టు 28 ప్రభాతవార్త

సోదర సోదరీమణుల ఆత్మీయ రక్త సంబంధాల కు ప్రత్యేకగా ప్రతీక గా రక్షాబంధన్ నిలుస్తుందని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు. శుక్రవారం రక్షాబంధన్ వేడుకల సందర్భంగా ఆమె కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు నాయకులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ వేడుక సోదరులకు అక్క చెల్లెలు ఇచ్చే ఆశీర్వాద రక్ష అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలిగినప్పుడు శాంతి ప్రేమానురాగాలు బాధ్యతలు బంధాలు బలపడతాయని అన్నారు. గొప్ప సాంప్రదాయ బాధ్యతలతో కూడిన వేడుకగా ఉన్న రక్షాబంధన్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సోదర సోదరీ భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మి తులసి, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం , కరివేద సుధాకర్, సూర్యదేవర కోటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లింగాలకు రాఖీలు కట్టిన మహిళలు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజుకు మాది కౌన్సిలర్ తాండ్ర జ్యోతి తోపాటు పలువురు మహిళా మణులు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అన్నం శెట్టి అప్పారావు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్

## కిటకిటలాడిన స్వీట్ రక్షాబంధన్ షాపులు





తల్లాడ ఆగస్టు 28 :ప్రభాతవార్త

అను బంధాలకు ఆప్యాయతలకు అనురాగమైన రక్షాబంధన్ ను తల్లాడ మండలం లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు రాను రాను రక్షాబంధన్ కు మరింత డిమాండ్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి మొన్నటి వరకు కొన్ని వర్గాలే రక్షాబంధన్ జరుపుకునే పరిస్థితి ఉండగా సోషల్ మీడియా పుణ్యమా అంటూ సాధారణ మధ్యతరగతి కుటుంబాల వారే పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు గురువారం రాత్రి నుండే ప్రత్యేక ౨ గా షామియానాలు వేసి రాఖీల వ్యాపారం భారీ స్థాయిలో స్వీట్ షాప్ లో వద్ద రద్దీ కొట్టొచ్చినట్లు కనపడుతుంది కులమతాలకతీతంగా రక్షాబంధన్ కార్యక్రమంలో స్నేహితులు సోదరులు అక్క చెల్లెలు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు రక్ష బంధన్ పురస్కరించుకొని చిన్నారులకు కూడా ఊహ తెలియక ముందు తల్లిదండ్రులు రాఖీలు కట్టించి సంస్క ృతికి తీసుకురావడం శుభ పరిణామంగా భావించవచ్చు

# పంటల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు డిజిటల్ క్రాఫ్ సర్వే.

## ఏన్కూరు మండలంలోని అన్ని గ్రామాల్లో డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రారంభం..



ఏన్కూరు,ఆగస్టు 28, ప్రభాత వార్త :

మండలంలోని రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు డిజిటల్ క్రాప్ సర్వే కా ర్యక్రమం ప్రారంభమైంది.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రక్రియ కొనసాగుతుండగా..ఆరికా యలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ పంట సర్వేను మండల వ్యవసాయ శాఖ అధికారి అవుకు.నరసింహ రావు పరిశీలించారు.పంటల నమోదు ప్రక్రియలో భాగంగా..జరుగుతున్న సర్వే తీరును ఆయన క్షణంగా పరిశీలిం చి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆరికాయలపాడు గ్రామంలో వాలంటీర్గా పనిచేస్తున్న బట్టు హనుమంత్ రె డ్డి డిజిటల్ క్రాప్ సర్వేను నిర్వహించారు.రైతుల పొలాలను పరిశీలించి..వారు సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారు.సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పంటల వివరాల ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు సూచించారు.ప్రభుత్వ పథకాలకు పంటల నమోదు కీలకం..ఖచ్చితమైన పంటల నమోదుకే డిజిటల్ సర్వే..కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రా మాలలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్నట్లు నరసింహారావు తెలిపారు.రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు కచ్చితంగా నమోదు కావడం వల్ల ప్రభుత్వ పథకాలు..వ్యవసాయ సేవలు..పంటల ఆధారిత ప్రయోజనాలు రైతుల కు సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.సర్వేకు రైతుల సహకారం అవసరం..మండలంలోని రైతులందరూ డిజిటల్ క్రాప్ సర్వేకు పూర్తి సహకారం అందించాలని వ్యవసాయ శాఖ అధికారి నర సింహారావు కోరారు.సర్వే సిబ్బంది తమ గ్రామాలకు..పొలాలకు వచ్చినప్పుడు సాగు చేస్తున్న పంటల వివరాలను సర్వే సిబ్బందికి స్పష్టంగా తెలియజేసి..పంటల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశా రు.ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తుంది.ఈ నేపథ్యంలో పంటల సాగు నమోదు ప్రక్రియను..డిజిటల్ రూపంలో చే యాలని ప్రభుత్వం నిర్ణయించిందని..అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ క్రాప్ సర్వే చేయడానికి సిద్ధమైందన్నా రు.పంటలు సాగు చేయకుండా..ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారిని కట్టడి చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు.అందుకోసమే నిజమైన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే పథకాలు పొందేలా.. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను తీసుకొచ్చిందన్నారు.డిజిటల్ క్రాఫ్ సర్వే నిర్వహణకు వ్యవ సాయ విస్తరణ అధికారులతో పాటు..గ్రామాలలోని ప్రైవేట్ వాలంటీర్ల ద్వారా పంటల సాగు సర్వే చేస్తుందన్నారు. గ్రామాలలోని వాలంటీర్లే ప్రతి సర్వే నెంబర్ కు వెళ్లి.. పంటల సాగు..రైతులు వివరాలు సేకరిస్తూ ఫోటోలు తీసి డీసీ ఎస్ యాప్ ద్వారా..అప్లోడ్ చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి సఫావత్తు సైదులు,రైతులు వాసి రెడ్డి నాగేశ్వరరావు,ఏలుగోటి అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ,లింగాల



మధిర ఆగస్టు 28 ప్రభాతవార్త

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం మధిర పర్యటించారు. మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన కొనకంచి ఫ్రాన్సిస్ మరియమ్మ ల కుమారుడు ప్రశాంత్ ప్రసన్న వివాహ వేడుకకు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామంలో బీ.ఆర్.యస్ పార్టీ మండల నాయకులు చావా వేణు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వాసవి మాతకు వైభవంగా చీరల అలంకరణ.

మధిర ఆగస్టు 28 ప్రభాతవా ర్త





మధిర పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా వాసవి మాతకు వివిధ రంగుల చీరలతో ప్రత్యేక అలంకరణ ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసులు శేషాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతోనిర్వహించారు.చీరలతో అలంకరించిన వాసవి మాతను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు, వాసవి మాత భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ

కారేపల్లి,ఆగస్టు 28 ప్రభాతవార్త

సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు. మహిళలు,యువతులు తమ సోదరులకు రాఖీలు కట్టి,వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందించి,ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.రాఖీ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత,ప్రేమానురాగాలు వెల్లివిరిశాయి.పలుచోట్ల నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు,యువతీయువకులు ఉత్సా హంగా పాల్గొ న్నారు. ఆయా ప్రాంతాల్లో సందడి వాతా వరణం నెలకొనగా, రాఖీ దుకా ణాలు కిక్కిరిసాయి.

# ఘనంగా విహెచ్ పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 28:**

అశ్వాపురం మండల కేంద్రంలో గల ఆదివాసి భవన్ వేదికగా అశ్వాపురంలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు ఇసంపల్లి కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకులకు మనందరికీ ఈ రోజు ఎంతో ప్రత్యేకమైన రోజని, వికలాంగత అనేది ఒక వ్యక్తి యొక్క సామర్థ్యానికి ముగింపు కాదని, శారీరకంగా కొన్ని పరిమితులు ఉండవచ్చు కానీ ఆత్మవిశ్వాసానికి, ప్రతిభకు, ఆలోచనా శక్తికి ఎలాంటి పరిమితులు ఉండకూడదన్నారు. అవకాశం ఇస్తే వికలాంగులు కూడా సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని, ఈ సమితి ఆవిర్భావం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం వికలాంగుల హక్కులను సాధించడం, వారి




సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం, ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితులు కల్పించడమన్నారు. ఆదివాసి జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవం, స్వేచ్ఛతో జీవించే హక్కును కల్పించిందని, అదే విధంగా వికలాంగుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు కూడా ఉన్నాయి. కానీ చట్టాలు పుస్తకాల్లో ఉండటానికి మాత్రమే సరిపోతున్నాయని, అవి ప్రతి వికలాంగుడి జీవితంలో అమలుకావాలన్నారు. వికలాంగులకు పెన్షన్, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు, ఇళ్ల కేటాయింపు, రవాణా సౌకర్యాలు, సహాయక పరికరాలు, ఆరోగ్య సేవలు వంటి అంశాల్లో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వికలాంగులు తమ హక్కులను పొందేందుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా అందాలన్నారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను మాట్లాడుతూ వికలాంగులను జాలి చూపుతో చూడాల్సిన అవసరం లేదని, అవకాశం గౌరవం ఇవ్వాలని మీరుఏం చేయగలరు అని ప్రశ్నించకుండా మీ ప్రతిభను ఎలా ఉపయోగించుకోవచ్చు అని సమాజం ఆలోచించాలన్నారు. ఒక్క వికలాంగుడి సమస్య పరిష్కారం అయితే అది ఒక కుటుంబానికి వెలుగని, వేలాది వికలాంగుల జీవితాల్లో మార్పు వస్తే అది సమాజానికి అభివృద్ధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు సభ్యులు తెల్లం లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పేటెంట్ బిఆర్ఎస్ పార్టీ దే.

**కేసిఆర్ స్వప్నం సీతారామ ప్రాజెక్టు.**
**రేగా కాంతారావు మానస పుత్రిక మారెళ్ళపాడు.**
**రెండేళ్లు నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం.**
**బిఆర్ఎస్ పోరాట ఫలితమే లెఫ్ట్ కెనాల్ నిర్మాణం.**
**మిగిలిన పనులను తక్షణమే ప్రారంభించాలి.**

**అశ్వాపురం.ప్రభాతవార్త, ఆగస్టు 28:**

కెసిఆర్ కలల స్వప్నం సీతారామ ప్రాజెక్టు, రేగా కాంతారావు మానస పుత్రిక మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకమని కేవలం ఈ ప్రభుత్వంలో 25 కోట్ల రూపాయల వ్యయంతో లెఫ్ట్ కెనాల్ మాత్రమే నిర్మించారని, తక్షణమే మిగిలిన పనులను ప్రారంభించి మారెళ్ళ పాడు రిజర్వాయర్ కు గోదావరి నీళ్ల తరలించి, తద్వారా మండలంలోని అన్ని చెరువులను, కుంటలను నింపి మండలంలోని ప్రతి ఎకరాకు గోదావరి జలాలను అందించాలని, మండల రైతాంగానికి రాష్ట్ర మంత్రులు హామీ ఇవ్వాలని అశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ తెలంగాణా భవన్ లో పాత్రికేయుల సమావేశంలో మండల అధ్యక్షులు కోడి అమరేందర్ మాట్లాడుతూ మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో మంజూరైన పథకమని. 2023 జనవరిలో రూ. 420 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకానికి రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రెండేళ్ల పాటు మారెళ్ళపాడు పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ ప్రాంత రైతుల త్యాగంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్విచ్లు వేసి మోటార్లు ఆన్ చేసి గోదావరి జలాలను నెత్తిన చల్లుకొని ఖమ్మం జిల్లాకు నీళ్ల తరలించకు పోతుంటే, ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు ఇవ్వకుండా చుక్క నీరు కూడా ఇక్కడి నుంచి తరలించేది లేదని బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిక తో, స్థానిక రైతాంగంతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నిరంతర పోరాటాల, ఆందోళనల ఫలితమే నేడు మారెళ్ళ పాడు లెఫ్ట్ కెనాల్ నిర్మాణమన్నారు. సాగునీళ్ల కోసం పోరాటం



చేస్తుంటే మా పార్టీ నాయకులను జైలుకు పంపిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నేడు అశ్వాపురం మండలానికి విచ్చేస్తున్న మంత్రులు మిగిలిన పనులను పూర్తి చేస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ కలల స్వప్నం: మర్రి మల్లారెడ్డి నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణలో స్వరాష్ట్రంలో కరువైనా, కాలమైనా రాష్ట్రంలో రైతాంగానికి సాగునీటి కొరత ఉండకూడదని, వృధాగా సముద్రానికి పోతున్న గోదావరి జలాలను ఒడిసిపట్టి ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని రైతాంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టారని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అన్నారు. 2005 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మండలంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం తలపెట్టారని, 2005 నుండి 2014 వరకు వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలు ఆ పనులు కాగితాలకే పరిమితం అయ్యాయని ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించే డిజైన్ ఉన్న ఈ ప్రాజెక్టును రీ డిజైన్ చేసి సీతారామ ప్రాజెక్టుగా రూపకల్పన చేసి ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో 2017లో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టు పనులు శరవేగంగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ముందుకు సాగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్మాణంతోటే కృషి తోటే నేడు గోదావరి జలాలు బీడు భూములుగా మారిన సాగు భూములకు తరలుతున్నాయని ఆయన అన్నారు. ఈ విషయం ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు గత ప్రభుత్వంలో కూడా మంత్రులుగా ఉన్నారని వారికి తెలుసన్నారు. ఎన్ని మాయ మాటలు చెప్పినా సాగునీటి ప్రాజెక్టుల పై చిత్తశుద్ధి, రైతులపై చిత్తశుద్ధి ఉన్నది ఒక్క బిఆర్ఎస్ పార్టీకేనని అది రాష్ట్ర రైతాంగానికి మొత్తం తెలుసని ఆయన పేర్కొన్నారు. మారెళ్ళ పాడు పేటెంట్ బిఆర్ఎస్ పార్టీ దే: సూదిరెడ్డి గోపిరెడ్డి మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం పేటెంట్ బిఆర్ఎస్ పార్టీ కే చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం 420 కోట్లతో మంజూరు అయిందని, ఈ పథకం డిజైన్ మారెళ్ళ పాడు రిజర్వాయర్కు నీటిని తరలించి అశ్వాపురం మండలంలోని ప్రతి ఎకరాకు, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాగుభూములతో సహా సాగునీరు అందించాలని ఉద్దేశంతో దీన్ని డిజైన్ చేశారన్నారు. 25 కోట్ల పనులతో మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ మాత్రమే పూర్తయిందని, కేవలం ఆరు పంచాయతీల రైతుల సాగుభూమి తుమ్మలచెరువు ఆయకట్టుకు మాత్రమే నీరు అందుతుందని, మిగిలిన పనులను కూడా తక్షణమే పూర్తిచేసి అశ్వాపురం మండలంలోని అన్ని చెరువులు కుంటలు నింపి సాగు భూములకు నిరంధించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మాణం విషయంలో కూడా గత ప్రభుత్వంలో రూపొందించిన రూ. 420 కోట్ల ప్రాజెక్టు డిజైన్‌నే కొనసాగించాలని ప్రస్తుతం డిజైన్‌లో మార్పులు చేయడం వల్ల భవిష్యత్తులో రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామపంచాయతీల ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మిగిలిన పనులను ప్రారంభించాలని, లేనిపక్షంలో మండల రైతాంగంతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు జగ్గారం ఉప సర్పంచ్ లంకెల రమేష్, సీనియర్ నాయకులు నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, ముత్యాల నరహింహారావు, చింతిర్యాల సర్పంచ్ కొరసా అలివేలు, గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య, ఎలకలగూడెం సర్పంచ్ కల్లేటి నాగమణి ఆనందాపురం ఉపసర్పంచ్ దేవనబోయిన మహేష్, కడారి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

---




## చింతకుంటలో మలేరియా ఫీవర్ సర్వే

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 28:**



మల్లెలమడుగు గ్రామపంచాయతీ లోని చింతకుంట గ్రామంలో ప్రజలు జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆరోగ్య సిబ్బంది గ్రామంలో కుటుంబాలను సందర్శించి జ్వరం వచ్చిన వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఆరోగ్య శిబిరంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన మందులను అందించారు. గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి, దోమల పెరుగుదలను అరికట్టడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు లలిత కుమారి, నాగమణి, ఆశా వర్కర్ పూర్ణ పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా మిలాద్ ఉన్ నబి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28:**

మణుగూరు మండల కేంద్రంలోని శేషగిరినగర్ జామే మసీదు సదర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని జుమా నమాజ్ అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ముస్లిం సోదరులు, చిన్నారులు చేతిలో జెండాలు పట్టుకుని శాంతి ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, మద్యం, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ సభ్యులు ఎండి మోహినుద్దీన్, ఇస్మాయిల్, ఖాసీం, జావిద్, మత పెద్దలు ముస్తఫా, సిరాజ్, నూరుద్దీన్, కమారేఆలం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28:**

కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన సింగరేణి కాంట్రాక్ట్



కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆయన స్వగృహంలో కలసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌డీ నాసర్ పాషా మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు వేతన పెంపు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

**దమ్మపేట రూరల్ ఆగస్టు 28 ప్రభాత వార్త :**




అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పూసుకుంట చెక్ పోస్ట్ వద్ద అటవీ శాఖ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ శ్రీను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పాల్వంచ అటవీ డివిజన్ పరిధిలోని దమ్మపేట అటవీ రేంజ్ లో పూసుకుంట చెక్ పోస్ట్ వద్ద సాధారణ తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను తనిఖీ చేయగా సరైన పత్రాలు లేవని గుర్తించి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ ను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన కు సంబంధించి చట్ట నిబంధన ప్రకారం కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమ ఇసుకను అరికట్టేందుకు చెక్ పోస్టుల వద్ద నిరంతరం వాహన తనిఖీలు చేపడతామన్నారు. అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక, అటవీ వనరులు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రేంజ్ శ్రీను హెచ్చరించారు.

## అమరవీరులకు విప్లవ జోహార్లు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త :**



బాషీర్ బాగ్ అమరవీరులకు సిపిఎం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మండల సిపిఐ పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల కాల్పులలో అమరులైన సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లకు మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు ఘన నివాళులర్పించారు. అనంతరం మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్షీ మ్రనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్స రంలో ఆనాటి చంద్రబాబ నాయుడు విద్యుత్ సంస్కరణలు, ప్రపంచ బ్యాంకు షరతులతో ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రాణాలు కోల్పోయిన అమరులకు రెడ్ సెల్యూట్ అన్నారు. విద్య ,వైద్యం , విద్యుత్ ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడి విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, కౌశిక్, కొప్పుల శ్రావణి, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ తనయుడు హిమాన్షుకు రాఖీ కట్టిన ఇవాంక

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త**




రక్షాబంధన్ పర్వది నాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట టిఆర్ఎస్ నాయకుడు మోటూరు మోహన్ కుమార్తె ఇవాంక శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మనవడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తనయుడు కల్వకుంట్ల హిమాన్షు రావుకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఇవాంక హిమాన్షుకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆప్యాయంగా జరుపుకున్నారు. రాఖీ కట్టిన అనంతరం హిమాన్షు ఇవాంకకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమెకు ఆశీస్సులు అందించారు. ఈ రాఖీ వేడుక ఆత్మీయంగా, ఆనందంగా సాగింది.

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

### కేసు నమోదు చేసిన ఎస్ఐ

**బయ్యారం, ప్రభాతవార్త, ఆగస్టు 28.**

బయ్యారం మండలంలోని బాలాజీ పేట గ్రామంలో ఈనెల 20న గుగులోత్ ఈరు(45) మద్యం మత్తులో ఇంట్లో పత్తి చేనుకు కొట్టేందుకు తీసుకువచ్చిన గడ్డి మందును తాగాడు. అతనికి వాంతులు కావడంతో గమనించిన భార్య, కుటుంబ సభ్యులు వెంటనే అతడిని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు. మృతుని కుమారుడు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు.

## ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

### జె.న్.టు.యు కాలేజిలో చెట్లకు రాఖీలు కట్టిన విద్యార్థులు

**మహబూబాబాద్ టౌన్, ఆగష్టు 28, ప్రభాతవార్త :**



మహబూబాబాద్ జె ఎన్ టి యు కాలేజ్ లో శుక్రవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా హృదయం, హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఆధ్వర్యంలో వివిధ రకాల చెట్లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ చెట్లకు రాఖీలు కంటే పండుగను హిందూ సాంప్రదాయంగా అన్నదమ్ములకు బొట్టు పెట్టి స్విట్స్ తినిపించి రాఖీలు ఎలా కడుతారో అదే విధంగా మా సంస్థ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్స రాలుగా చెట్లకు పసుపు కుంకుమ పూసి చెట్లకు రాఖీలు కట్టి వాటి మధ్యలో పండగను జరుపుకుంటున్నామని, నేడు మనం వాటిని రక్షి స్తే అవి వృక్షాలుగా ఎదిగి మనలను రక్షి స్తాయని, చెట్లు అనేక రకాల జీవరాసులకు, మానవులకు ప్రాణవయువును అందిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువ ప్రచారం జరగాలి అంటే ప్రతి ఒక్కరు మీ వంతుగా కృషి చెయ్యాలని విద్యార్థిని. విద్యార్థులను. ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జె.న్.టు.యు కాలేజీ అధ్యాపాకులు, విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, సిబ్బంది, పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత, దైద హర్షిత్, దైద హర్షిక తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్‌గా పధోన్నతి పొందిన రాజమహేంద్రనాయక్‌కు అభినందనలు

### - సీఎస్ - డీజీపీలను మర్యాదపూర్వకగా కలిసిన వెస్ట్‌జోన్ డీసీపీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఐపీఎస్‌గా పదోన్నతిపొందిన సందర్భంగా వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు నుంచి శుభాకాంక్షలు, అభినందనలు స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీఆనంద్, ఐపీఎస్‌ను కూడా డీసీపీ రాజమహేంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి తన పధోన్నతి సందర్భంగా వారిఆశీస్సులు, శుభాకాంక్షలు పొందారు. ఐపీఎస్‌గా పదోన్నతి తనకు మరింత బాధ్యతను పెంచిందని, పోలీసుశాఖలో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని డీసీపీ రాజమహేంద్రనాయక్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీఆనంద్ రాజమహేంద్ర నాయక్‌కు అభినందనలు తెలియజేసి, భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయిలో సేవలందించాలని ఆకాంక్షించారు.







## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**దమ్మపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త**



దమ్మపేట మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. సోదరీసోదరుల అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను పురస్కరించుకుని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉదయం నుంచే కోలాహలం నెలకొంది. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణకి రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి. ఎమ్మెల్యే ఆమెను హృదయపూర్వకముగా సోదర భావంతో ఆశీర్వదించారు.

## రైతును బెదిరించిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**అశ్వారావుపేట రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త**

మీడియా పేరు చెప్పి రైతును బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు వ్యక్తులను అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. దమ్మపేటకు చెందిన పండు కిరణ్ , సయ్యద్ జానీ అహ్మద్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ నెల 24 తెల్లవారుజామున రామచంద్రాపురం ఎక్స్ రోడ్డు సమీపంలో పొగాకు లోడుతో వెళ్తున్న కొ లికపోగు నరేంద్ర ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. తాము ప్రెస్ ప్రతినిధులమని చెప్పి డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. డ్రైవర్ డయల్112కు ఫోన్ చేసేందుకు ప్రయత్నించగా, అతని ఫోన్ లాక్కునేందుకు ప్రయత్నించి, చంపుతామని బెదిరించారు. అనంతరం అతని వద్ద ఉన్న రూ.5,000 నగదును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,000 నగదు, ఖిటీ మీడియాఖి ప్రెస్ ఐడీ కార్డ్, నేరానికి ఉపయోగించిన టీవీఎస్ స్టార్ సిటీ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. మీడియా గుర్తింపు కార్డులను దుర్వినియోగం చేస్తూ అక్రమ వసూళ్లకు, బెదిరింపులకు పాల్పడితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని సిఐ నాగరాజు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై యయా తి రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త**



భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం-2026ను వ్యవసాయ కళాశాల, అశ్వారావు పేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, వారిలో క్రీడాస్ఫూర్తి, శారీరక దారుఢ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి, నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల కోసం వివిధ ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడం, జట్టు స్ఫూర్తి క్రమశిక్షణను అలవర్చుడం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొంటూ వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట అసోసియేట్ డీన్ డా. జె. హేమంత్ కుమార్ మార్గదర్శకత్వం సహకారం అందిస్తున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, విద్యతో పాటు శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని డీన్ సూచించారు.

# తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం..రక్ష సంబంధానికి ప్రతిరూపం.

.ఏన్కూరు,ఆగస్టు 28, ప్రభాతవార్త

:తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ..అన్నా చెల్లెళ్లు..అక్క తమ్ముళ్ల ఆత్మీ య వేడుక..రక్త సంబంధానికి ప్రతిరూపం..తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం..రక్షాబంధన్..దీనిని రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు.అమ్మ లోని ప్రేమను..నాన్నలోని బాధ్యతను స్వీకరించే సోదరుడికి..సోదరి కట్టే కంకణమే రక్షాబంధన్..ప్ర తి శ్రావణ పౌర్ణమి రోజున తోడబుట్టిన అన్నా..తమ్ముళ్లతో తమ పేగు బంధం కలకాలం నిలవాలని.. అక్కా..చెల్లెళ్లం తా కోరుకుంటారు.ఈ సందర్భంగా సోదరుల నోరు తీపి చేసి..సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని..మనసారా ఆకాంక్షిస్తారు.ఇలా అన్నా..చెల్లెళ్లు..అక్కా తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి రాఖీ పండుగ వారిథిలా నిలుస్తుంది..అ న్నా..చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో.. ఆనందోత్సా హాలతో నిర్వహించారు.ఆడ పడుచులు పుట్టింటికి రావడంతో గ్రామాలలో సందడి కనిపించింది.ఆడపడుచులు తమ తోబుట్టువులైన అన్నలు.. తమ్ముళ్లకు రాఖీలు కట్టి సాంప్రదాయాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు..సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి..వారి ఆయు రారోగ్యాలు.. సుఖసంతో షాలను ఆకాంక్షించారు.ఆత్మీయతకు అద్దం పట్టే రాఖీ పండుగ సందర్భంగా..చెల్లి అండగా..చెల్లికి అన్న తోడుగా.. జీవితాంతం ఉంటామని భరోసా ఇస్తూ..సోదరీమణులు తమ సోదరుల చేతులకు రక్షాబంధనాలను కట్టి..స్వీట్లు తినిపించి..శుభాకాంక్షలు తెలిపారు.మంగళ హారతులు పట్టి చల్లగా ఉండాలని..ఈ బంధం జన్మజన్మలుగా కొనసా గాలని ఆశీర్వదించారు.చిన్నారులు..చిట్టి చేతులకు రాఖీలు కట్టించుకుని మురిసిపోయారు.సోదరులు తమ అ క్కా..చెల్లెళ్లకు బహుమతులు అందజేసి..వారి రక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.దీంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు ఒకచోట చేరడంతో గ్రామా ల్లో సందడి కనిపించింది.అన్నా చెల్లెళ్ల మధ్య ప్రేమానురాగా లను మరింత పెంపొందించే ఈ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.చిన్నారుల నుంచి..పెద్దల వరకు రాఖీ వేడుకల్లో ఉత్సా హంగా పాల్గొన్నారు.







# శ్రావణ శోభ..వెంకటేశ్వరుని సన్నిధిలో భక్తుల సందడి.

.ఏన్కూరు,ఆగస్టు 28, ప్రభాతవార్త

:మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలసిన కలియుగ ప్రత్యక్ష దై వం అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి..శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయాల్లో శ్రావణమాసం సందర్భంగా..శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆలయ ఈవో ఉడ తనేని రామారావు ఆధ్వర్యంలో..శ్రీ పద్మావతి అమ్మ వారి దేవాలయం సన్నిధానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకొని..ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో అ మ్మవారికి ప్రత్యేక పూజలు..అభిషేకాలు నిర్వహించి..మహిళలు కుంకుమతో అమ్మవారిని ఆరాధించారు.అనంతరం స్వామివారిని..అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయాల వేద పండితులు శ్రీనివాస్ ఆచార్యులు..సత్యనారాయణ ఆచార్యులు మాట్లాడుతూ..శ్రావణ మాసం లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడం విశేషమని తెలిపారు.అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో పూజించడం వలన కు టుంబములో సుఖశాంతులు..సౌభాగ్యం కలుగుతాయని తెలిపారు.అమ్మవారి సన్నిధిలో నిర్వహించే ప్రత్యేక పూ జలు..కుంకుమా ర్చన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి..అమ్మవారి ఆశీస్సులు పొందా లని కోరారు.కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మి క వాతావరణంతో కళకళలాడింది.భక్తుల రాకతో వీరభద్రుని స్వామి గుట్టపై సందడి నెలకొంది.అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక సందడి..భక్తిశ్రద్ధలతో పద్మావతి అమ్మవారికి కుం కుమార్చన..శ్రావణమాస వేళ..అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు..పద్మావతి అమ్మవారి సన్నిధిలో మహిళల సందడి..వెంకటేశ్వరుని కొండపై భక్తుల ఆధ్యాత్మిక సం దడి నెలకొంది.అదే విధంగా గార్ల ఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవాలయంలో..హిమాంనగర్ గ్రామం లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో..ఏన్కూరు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో.. అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో.. చెరువు కట్ట బజార్ లోని దక్షిణ ముఖ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో..శ్రీ కోదండ ా వ ా ల య ం ల ో . . త ా త క్క లింగన్నపేట..తిమ్మారావుపేట గ్రామాలలోని కోదండ రా మాలయాలలో స్వామి వార్లకు దేవాలయాల వేదపండితులు అభిషేకాలు..పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భ క్తులు..మహిళలు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు..దీంతో దేవాలయాలలో సందడి వాతావర ణం నెలకొంది.



# గుంటల మయంగా మారిన ప్రధాన రహదారి మార్గం

## అధికారులు రహదారిని పట్టించుకోరా?

కారేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని మాదారం రొట్టె మాకు రేవు గ్రామాల మధ్య గల 7 కిలోమీటర్ల రహదారి మార్గం అధ్వానంగా మారింది. రహదారి మార్గంపై కంకర లేచిపోవడంతో పాటు లోతైన గుంటలు ఏర్పడడంతో తరచుగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. తరచుగా మండల అధికారులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్న మరమ్మతులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి ప్రధానంగా రొట్టెమ్మకిరేవు గ్రామ సమీపంలో రైల్వే గేటు వద్ద మూలమలుపు మార్గం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో పూర్తిగా కంకర లేచిపోవడంతో పాటు గుంటలు ఏర్పడి ఎదురుగా వాహనం వస్తే తప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ మార్గం ద్వారా భారీ వాహనాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎర్రమరం తోలకాలు జరగడంతో బీటీ రహదారి పగుళ్లు వచ్చి గుంటలు ఏర్పడ్డాయి. ఇటీవల కాలంలో మాదారం కారేపల్లి రహదారి మార్గం మరమ్మత్తుల పనులు జరుగుతుండడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది . బీటీ రహదారి మార్గం ఇరువైపులా చెట్లు అలుముకుని ప్రయాణించటానికి వీలు లేని దుస్థితి నెలపొంది ద్విచక్ర వాహనా దారులు తరచుగా ప్రమాదాలకు గురికావలసి వస్తుంది ఇటీవల ఈ రహదారి మార్గంలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే . పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సి న అవసరం ఉంది .








## మండలంలో రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి విస్తృత పర్యటన





కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి శుక్రవారం కామేపల్లి మండలం లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా వారు పలు కు టుంబాలను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అదే విధంగా పలు శుభ కార్యక్రమాలలో,రాఖీ పౌర్ణమి వేడుకల్లో కూడా పాల్గొన్నారు. మండల పరిధిలోని పండితాపురం,ముచ్చర్ల ,గోవింద్రాల,నెమలిపురి తండాలలో వారు పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గింజల నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్,కాంగ్రెస్ నాయకులు గాదె రాంబాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీ సీ నల్లమోతు లక్ష్మయ్య, పండితాపురం గ్రామ అధ్యక్షుడు దుండిగల శబరినాథ్,పండితాపురం గ్రామ కమిటీ,ముచ్చర్ల గ్రామ కమిటీ రాము,గోవింద్రాల ఉపసర్పంచ్ ఆలోత్ తారా శివ, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ,నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం నాయక్,నెమలిపురి గ్రామ కమిటీ,సాతానిగూడెం గ్రామ కమిటీ పాల్గొని బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించడం జరిగింది.

## మహిళలకు రక్షణ భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత

కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :



అన్నాచెల్లెళ్ల అనురాగానికి, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండు గను పురస్కరించుకుని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్‌కు ఆయన సోదరి నవ్య శుక్రవారం రాఖీ కట్టి,స్వీట్లు తినిపించి ఆప్యాయతలు పంచుకు న్నారు తోబుట్టువుల మధ్య బంధం కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా, సమాజంలో తోటి మహిళలను సోదరీమణు లుగా భావించి వారి హక్కుల కోసం,రక్షణ కోసం నిలబడాల్సి న అవసరం ఉందన్నారు. .ఈ వేడుకలో సోనీ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ధారావత్ బద్రు నాయక్

కారేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త



సింగరేణి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత పొలం పల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎన్నో సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీ సేవలందిస్తూ ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి పనులను నిర్వహించిన బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ పదవి లభించడం సంతోషించదగ్గ విషయమని పలువురు కాంగ్రెస్ నేతలు అన్నారు. కార్యదర్శిగా ఎన్నికైన బద్రు నాయక్ మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన నమ్మకం మేరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించుటకు సహకరించిన రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరిఎంపీ రఘురాం రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్ పై బూత్ లెవల్ ఏజెంట్లు కీలకపాత్ర పోషించాలి

**బిఎల్ ఎ లకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త**

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు సర్ కార్యక్రమంపై గ్రామాల్లో బూతులెవలు ఏజెంట్లు ఓట్లు మిస్ కాకుండా కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద బిఎల్ఎ లకు దిశా నిర్దేశం చేశారు. సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నియోజకవర్గస్థాయి సర్ కార్యక్రమంపై బూతు లెవల్ ఏజెంట్ల సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువు ఉన్నదృష్ట్యానియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన బూతు లెవెల్ ఏజెంట్లు ( బిఎల్ఎ) గ్రామాల్లో బాధ్యతగా వ్యవహరించి ఏ ఒక్క ఓటు మిస్ కాకుండా నమోదు చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఓట్లు జాబితా విషయంలో బూతు



లెవల్ఏజెంట్లు స్థానిక బిఎల్వోల సహకారం తీసుకొని ఏ ఒక్క ఓటర్ కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బిఎల్ఈలకు సూచించారు. సర్టిఫికెట్లు విషయంలో ఆయా మండలాల ఎమ్మార్వోలకు కూడా తాను జాప్యంలేకుండా జారీ చేయాలని ఎమ్మెల్యే ఎమ్మార్వోలను కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి వెంకటేశ్వర్లు, సర్ ఇన్చార్జి డి రవీంద్ర లుసర్ గడువు నెలరోజులు ఉన్న దృష్ట్యా బూత్ లెవెల్ ఏజెంట్లు బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం గ్రామాల్లో బూతు లెవల్ ఏజెంట్లు పై ఎంతో నమ్మకంతో ఏర్పాటు చేసిందని ఓట్లు మిస్ కాకుండా బిఎల్ఎ లు బాధ్యతగా పనిచేయాలని జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఇన్చార్జి రవీందర్ లు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ, మున్సిపల్ చైర్పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, విరువాడ అపర్ణ నాగభూషణం, దూదిపాల రాంబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మహమ్మద్ కమల్ పాష, పలు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, నియోజకవర్గంలోని బూతు లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.




## ఎండిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం

**కల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త**



కల్లూరు లోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా మరియు రైతు వేదిక ఎదురుగా ఎండిన చెట్టు ప్రమాదకరంగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు. కార్యాలయం ఎదురుగా ఉన్న చెట్టు రైతు వేదిక ఎదురుగా ఉన్న చెట్టు ఎప్పుడుకూలుతుందో ఎప్పుడు పడిపోతుందో ఎవరి మీద పడుతుందో సందేహంతో కార్యాలయాలకు వస్తు పోతున్న ప్రజలు చర్చించుకుంటున్నారు. అట్టి ఎండిపోయిన చెట్టులను తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద నిలిచిన నీరు

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**కల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని లింగాల ఎగ్జిట్ వద్ద ఎక్కే వాహానాలకు వర్షాలతో చిన్న తటాకం వలె నీరు నిలవబడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు మరియు కల్లూరు టు మధిర వెళ్లి రహదారిపై కూడా ఇదే నీరు అడ్డు రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలుపుతున్నారు ఆ నీరు నిల్వ లేకుండా మార్గాన్ని చేసి ఇబ్బందులు తొలగించాలని గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కే వాహనదారులు మరియు కల్లూరు టు మధిర రహదారిలో రాకపోకలు చేస్తున్న వాహనదారులు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులను కోరుతున్నారు.

## అంబరాన్నంటిన రాఖీ సంబరాలు

**సోదరుల మణికట్టుపై ఆప్యాయత బంధం**

**కల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త**



కల్లూరు మండల వ్యాప్తంగా రక్షాబంధన్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఆత్మీయతతో కూడిన వాతావరణంలో జరిగాయి. ఉదయం నుంచే మండలంలోని అన్ని గ్రామాల్లో ఆడపడుచుల హడావుడి, పండుగ సందడి స్పష్టంగా కనిపించింది. కులమతాలకు అతీతంగా అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తమ తోబుట్టువుల క్షేమాన్ని కోరుకుంటూ, వారి మణికట్టుపై రాఖీలు కట్టాలని మహిళలు, యువతులు ఎంతో ఆత్రుతతో ఎదురుచూశారు. ఉదయాన్నే తలస్నానాలు చేసి, కొత్త బట్టలు ధరించి, పూజా సామాగ్రి, మిఠాయిలు, రంగురంగుల రాఖీలతో పూజా తలాలను సిద్ధం చేసుకున్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్న తమ సోదరుల ఇళ్లకు చేరుకోవడానికి తెల్లవారుజాము నుంచే బస్సులు, బైక్‌లపై మహిళలు ప్రయాణం చేయడంతో మండలంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. సొంత ఇళ్లకు, పుట్టింటికి చేరుకున్న ఆడపడుచులకు సోదరులు సాదరంగా స్వాగతం పలికారు. అన్నాదమ్ములు పీటలపై కూర్చోగా, సోదరీమణులు వారికి హారతులు ఇచ్చి, నుదుట తిలకం దిద్ది, తమ హృదయపూర్వక ప్రేమానురాగాలను చాటుతూ మణికట్టుకు రాఖీలు కట్టారు. తమ అన్నదమ్ములు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా దీవించారు. ఆపై ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.రాఖీ కట్టించుకున్న అనంతరం సోదరులు తమ చెల్లెళ్లకు, అక్కలకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఏ కష్టం వచ్చినా జీవితాంతం నీకు తోడుగా ఉంటాననే భరోసాను ఇస్తూ.. తమకు తోచిన రీతిలో, తమ చేతనైనంతగా నగదును, కొత్త బట్టలను, ప్రత్యేక బహుమతులను కానుకలుగా అందించి సోదరులు తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లోనూ అన్నదమ్ముల ఆప్యాయత వెల్లివిరిసింది.మండలంలోని పుల్లయ్య బంజరు పాటు అన్ని గ్రామాల్లో ఈ రాఖీ పండుగ వేడుకలు కుటుంబాల మధ్య ఐక్యతను, బంధాల విలువను మరోసారి చాటిచెప్పాయి. తోబుట్టువుల పవిత్ర బంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ రోజున ప్రతి ఇల్లూ ఆనంద నిలయంగా మారింది.



## బయ్యారం పెద్ద చెరువు నీటిని పంటలకు అందించడం సాధ్యం కాదు

**ఇరిగేషన్ శాఖ**

**బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు 28**

బయ్యారం పెద్ద చెరువు గతంలో మునుపెన్నడూ లేని విధంగా ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేక చెరువు నిండలేదని రాబోయే నీటి కష్టాలను అధిగమించేందుకు బయ్యారం చెరువు నీటిని పంటలకు విడుదల చేయడం సాధ్యంకాదని మండల రైతులకు ఇరిగేషన్ శాఖ డీఈ నాగార్జునసాగర్ తెలిపారు.శుక్రవారం మండల రైతులు బయ్యారం చెరువు నీటిని ప్రస్తుత పంటలకు విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరారు.ఈ సందర్భంగా డిఈ నాగార్జున సాగర్ మాట్లాడుతూ అరుతడి పంటలకు కూడా ఈ ఖరీఫ్,రబీ పంట కాలంలో నీరు విడుదల సాధ్యంకాదని తెలిపారు.తొందరపడి రైతులు ఎవరు చెరువు నీరుపై ఆధారపడి పంటలు సాగు చేయవద్దని సూచించారు.సాగు చేసి రైతులు నష్టపోవద్దని తెలిపారు. సూపర్ ఎల్నినో ప్రభావంతో మండలంలోని తాగునీటి ఇబ్బందులు అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి,ఏఈ పృథ్వి,మండల రైతులు నంబూరి మధు,కలింగ రెడ్డి,రామకృష్ణారెడ్డి, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31 వరకే చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ

**ఎంపీడీఓ వై.దీపిక.**

**బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 28.**



అర్హులైన పేదలు,బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్త పెన్షన్లు అందించను ందని బయ్యారం మండల ఎంపీడీఓ వై.దీపిక అన్నారు.ఈ పింఛన్ల కోసం ఆగస్టు 31 వరకు మాత్రమే అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సూచించారు. గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయనవసరం లేదని స్పష్టం చేశారు.గడువులోగా దరఖాస్తు చేసిన వారికి కొత్త పెన్షన్లు అందనున్నాయని ఆమె తెలిపారు.డయాలసిస్ రోగులు,దివ్యాంగులు,గీత,నేత కార్మికులతోపాటు తలసీమియా,సికిల్ సెల్ అనీమియా,హీమోఫీలియా రక్త సంబంధిత వైకల్య బాధితులకు కూడా దివ్యాంగుల కేటగిరీలో పింఛన్లు అప్లై చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.

## బయ్యారంలో ఘనంగా రాఖీ పౌర్ణమి

**బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 28.**

బయ్యారం మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకొన్నారు.అక్కా చెల్లెల్లు,అన్నదమ్ముల ప్రేమానురాగాల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ రోజు అక్కా చెల్లెల్లు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించుకొని ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు.మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఇతర గ్రామాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి చేరుకున్నారు.శుక్రవారం ఉదయం కూడా రాఖీల దుకాణాల్లో అమ్మకాలు కొనసాగినట్లు వ్యాపారులు తెలిపారు.రాఖీలు కట్టిన తమ అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు నూతన వస్త్రాలు,కానుకలు సమర్పించి ఆనవాయితీని చాటుకున్నారు.



# అడుగడుగునా ఆరాధన.. అంతులేని ఆత్మీయత..

**కందాళకు రాఖీ కట్టిన మహిళలు**
**ప్రతి గ్రామంలో గుండెల నిండా అభిమానం ఓర్పు, సహనమే జనాల గుండెల్లో నిలిపిందన్న కందాల**





కూసుమంచి, ఆగస్టు 28 (ప్రభాతవార్త ) : ఎన్నికలు, రాజకీయాలు, గెలుపోటములు వేరు.. కానీ ప్రజల మనసులు గెలుచుకోవడం పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కే సొంతం. శుక్రవారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున కందాలకు రాఖీ కట్టేందుకు బారులు తీరిన సంఘటన కూసుమంచి మండలంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహిళలను ఉద్దేశించి ఎన్నికల వరకే రాజకీయాలని తదనంతరం జనం గుండెల్లో చోటు సంపాదించుకోవడం ముఖ్యం అన్నారు. ఈరోజు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల సోదరీమణులంతా నాపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా కూసుమంచిలో పెండ్లి పీటల పైనుంచి నవవధువు స్వయంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి రాఖీ కట్టి తన సోదరుడిగా అపారమైన అభిమానాన్ని చాటుకున్న అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరూ అన్న చెల్లెలి అనుబంధానికి ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా రాఖీ పౌర్ణమి







మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు 28: మణుగూరు మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆయన సోదరి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి, సీఐ పాటి నాగబాబులకు మహిళా ఎస్ఐ, కానిస్టేబుళ్లు రాఖీలు కట్టారు. మండలవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొని, కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత వెల్లివిరిసింది.

# తమ్ముడు మీద మమకారంతో విగ్రహానికి రాఖీ కట్టిన అక్క



వైరా రూరల్ ఆగస్టు 28 (ప్రభాతవార్త) వైరా మండల పరిధిలోని ఉప్పలమడక గ్రామంలో కరోనా సమయంలో అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి అక్కిశెట్టి నాగేశ్వరరావు జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు గ్రామంలో కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తోబుట్టు అయిన అక్క రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరి సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి సంకేతంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తన తమ్ముడు విగ్రహానికి ప్రతి సంవత్సరం రాఖీ కట్టి స్వీట్లు పంపిణీ చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న సంఘటన విప్పలమడక లో వెలుగు చూసింది. వైరా మండలం విప్పలమడక గ్రామం లో అక్కిశెట్టి నాగేశ్వరరావు అనే వ్యక్తి కరోనాతో 2021 లో మృతి చెందాడు 2022 వ సంవత్సరంలో గ్రామంలో కుటుంబ సభ్యులు స్నేహితులందరూ కలిసి చనిపోయిన అక్కిశెట్టి నాగేశ్వరావు విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన సెంటర్ లో ఏర్పాటు చేశారు. నాగేశ్వరరావు జీవించి ఉన్న సమయంలో తన అక్క బండ్ల మణి, ఎంతో ఆప్యాయంగా ఉండేవారు ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి తమ ఆత్మీయ అనుబంధాన్ని పొందేవారు. తమ్ముడు కరోనా సమయంలో అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు స్నేహితులు కలిసి నాగేశ్వరరావు విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుండి నాగేశ్వరరావు అక్క బండ్ల మణి ప్రతి సంవత్సరము తమ్ముడు నాగేశ్వరరావు విగ్రహానికి పూల మాలవేసి తమ్ముడు చేతికి రాఖీ కట్టి తమ ఆత్మీయ అనుబంధం పంచుకోవడంతో కుటుంబ సభ్యులు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. మనిషి జీవించి లేకపోయినా విగ్రహాన్ని సైతం పూజించటాన్ని బంధువులు ప్రత్యేకంగా ఆమెను అభినందించారు.

# ఏన్కూరు గురుకులంలో 22 సీట్లు ఖాళీ.

**.విద్యార్థులకు మరో అవకాశం!**

ఏన్కూరు,ఆగస్టు 28,(ప్రభాతవార్త : ఏన్కూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల..జూనియర్ కళాశాలలో మొత్తం 22 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ వేము రాజు తెలిపారు. ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వేము రాజు విలేకరులతో మాట్లాడుతూ. .ఖాళీ సీట్ల భర్తీకి అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.5వ తరగతిలో 8 సీట్లు ఖాళీ:5వ తరగతి లో మొత్తం 8 సీట్లు ఖాళీగా ఉండగా..బీసీ.ఏ కేటగిరీలో 4,బీసీ.బీ కేటగిరీలో 3, బీసీ.డీ కేటగిరీలో 1 సీ టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ వేము రాజు తెలిపారు. **జూనియర్ కళాశాలలో 14 సీట్లు ఖాళీ :** జూనియర్ కళాశాలలో ఇంటర్మీ డి యట్ ప్రథమ.. సంవత్సరంలో ఎం పీసీ..బైపీసీ గ్రూపుల్లో కలిపి 14 సీట్లు ఖాళీగా ఉన్నాయి..ఇందులో ఎంపీసీ గ్రూపులో ఈడబ్ల్యూ ఎస్ కేటగిరీలో 1 సీటు ఖాళీగా ఉంది.. బైపీసీ గ్రూపులో 13 సీట్లు : బైపీసీ గ్రూపులో ఎస్సీకి 2,బీసీ.డీకి5,బీసీ.ఈకి2,ఇతరులకు1.. ఈడబ్ల్యూఎస్‌కు 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన వివరించారు.ఖాళీగాఉన్నసీట్లలోప్రవేశం పొందాల నుకునే విద్యార్థులు ఈనెల 31వ తేదీ సోమవారం ఉదయం 9: 00 గంటల నుంచి.. మధ్యాహ్నం 12:00 గంటల వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ల తో గురుకుల బాలుర పాఠశాల.. జూనియర్ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. .




## నేడు సిపిఐ మాస్ లైన్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

నేలకొండపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త: ఈనెల 29, 30వ తేదీ లలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఖమ్మం రూరల్ మండలం లోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో నిర్వహించనున్నట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామదాసు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో పి.రామదాసు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. ఈ తరగతులను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు క్లాసులను ప్రారంభించి, ప్రసంగిస్తారని చెప్పారు. ఈనెల 29న ఖిఖిభౌతిక వాదం చారిత్రక పరిణామంఖిఖి అనే అంశం పై గుర్రం అచ్చయ్య, ఖిఖిపార్టీ కార్యక్రమంఖిఖి అనే అంశం పై ఎం.హన్మే ష్ ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. అలాగే, 30వ తేదీన ఖిఖిసరుకు, శ్రమ, అదనపు విలువఖిఖిఅనే అంశంపై ఆవుల ఆశోక్, ఖిఖిపార్టీ నిర్మాణం పని విధానంఖిఖి అంశం పై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. ఈ శిక్షణ తరగతులకు డివిజన్, మండల, గ్రామ కార్యదర్శులు, ముఖ్యులు హాజరు కావాలని అయన చెప్పారు. ఎంపిక చేసిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని అయన కోరారు.

## వాడ వాడన రాఖీ పర్వదిన వేడుకలు



నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభతవార్త: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. అక్కా, చెల్లెళ్లు రాకతో కుటుంబాలలో సందడి నెలకొంది. సోషల్ మీడియా వేదికగా పలువురు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన నేలకొండపల్లిలో రాఖీలు, బేకరి దుకాణాల వద్ద జనంతో కిక్కిరిసిపోయాయి. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, గోవిందరావు, రాయపూడి నవీన్, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్ కడియాల నరేష్ తదితరులు మండల ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ, సోదరుల మధ్య అనుబంధాలు మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.

## బైక్ పై నుంచి పడి యువకుడికి తీవ్ర గాయాలు



నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభతవార్త: ప్రమాదవశాత్తు బైక్ నుంచి పడి యువకుడు కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగాపురంతండాకు చెందిన భూక్యా రామచందరరావు (26) అనే యువకుడు శుక్రవారం మంగాపురంతండా నుంచి వల్లభి గ్రామంకి బైక్ పై వెళ్తున్నాడు. బైక్ అదుపు తప్పి ప్రమాదవశాత్తు రోడ్డు పై పడ్డాడు. దీంతో సదరు యువకుడికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

# ఆధ్యాత్మిక పట్టణంలో.. కల్తీ కాటేస్తోంది..!

భద్రాచలంలో ఫుడ్ సేఫ్టీ దాడులు..
30 కిలోల సరుకులు డిస్కార్డ్...
తినే తిండిలో కల్తీనా..!
ఎక్స్‌పైరీ సరుకులు.. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు..
అధికారుల కొరడా
ప్రజారోగ్యంతో చెలగాటం..
రామ భక్తులను వదలని కక్కుర్తి గాళ్లు..!
కిరాణా షాపులు.. హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ నిఘా..
పలు అక్రమాలు వెలుగులోకి
సరుకు చూస్తే షాక్..!
15 దుకాణాల్లో తనిఖీలు
లైసెన్స్ లేదు.. నాణ్యత లేదు.. అంతా కల్తీ..!
అయినా వ్యాపారం జోరు..
భద్రాచలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు
ఎమ్మార్పీ ఏదీ..? ఎక్స్‌పైరీ డేట్ ఏదీ..?
హోటళ్లలో అపరిశుభ్రతపై ఫుడ్ సేఫ్టీ ఫోకస్
లైసెన్సులు లేకుండానే వ్యాపారమా..?
కిరాణా షాపులపై నిఘా.. అనుమానాస్పద సరుకుల స్వాధీనం
ముందు హెచ్చరికతో సరి..
మళ్లీ దొరికితే కఠిన చర్యలు..







**భద్రాచలం, ఆగస్టు 28(ప్రభాతవార్త):** ప్రజలకు నాణ్యమైన ఆహారం అందాల్సింది పోయి.. కొందరు వ్యాపారులు నిబంధనలను గాలికొదిలేస్తున్నారా..? కల్తీ, నాణ్యత లేని సరుకులతో ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారా..? అన్న అనుమానాలకు భద్రాచలం పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు బలం చేకూర్చాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మార్కెట్ ప్రాంతంలో అధికారులు చేపట్టిన తనిఖీల్లో పలు నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

### 15 దుకాణాల్లో తనిఖీలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ. శరత్ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంతంలోని కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్స్, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. సుమారు 15 దుకాణాలను పరిశీలించిన అధికారులు మిఠాయిలు, క్యాండీలు, ప్యాకేజ్డ్ ఫుడ్ తదితర వస్తువుల నాణ్యత, ప్యాకింగ్, లేబులింగ్, గడువు తేదీలు, నిల్వ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

### 30 కిలోల సరుకులు డిస్కార్డ్

తనిఖీల్లో వినియోగానికి అనర్హంగా ఉన్నట్లు గుర్తించిన సుమారు 30 కిలోల ఆహార పదార్థాలను డిస్కార్డ్ చేయించారు. నాణ్యతపై అనుమానాలు ఉన్న కొన్ని ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపించారు.

### ఎమ్మార్పీ.. ఎక్స్‌పైరీపై ఆరా

తనిఖీల సందర్భంగా కొన్ని ఆహార పదార్థాలపై ఎమ్మార్పీ, లేబులింగ్, గడువు తేదీలు తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వస్తువులపై అధికారులు దృష్టి సారించారు. హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత ప్రమాణాలను కూడా పరిశీలించినట్లు తెలుస్తోంది.

### లైసెన్సులు ఉన్నాయా..?

ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా FSSAI ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. కొన్ని వ్యాపార సంస్థల్లో లైసెన్స్ అంశాన్ని పరిశీలించి, నిబంధనలు పాటించాలని హెచ్చరించినట్లు సమాచారం. తొలి దశలో హెచ్చరికలు జారీ చేసినా.. నిబంధనలు పునరావృతంగా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

### హోటళ్లపైనా నిఘా

కిరాణా దుకాణాలకే పరిమితం కాకుండా హోటళ్లు, తినుబండారాల విక్రయ కేంద్రాల్లోనూ ఆహార నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలపై నిరంతర నిఘా అవసరమని ప్రజలు కోరుతున్నారు. కల్తీ లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయాలను అరికట్టేందుకు మరిన్ని తనిఖీలు నిర్వహించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ప్రజారోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ. శరత్ తెలిపారు. ఆహార భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రీసర్వే డేటా ఎంట్రీలో ఏమాత్రం పొరపాట్లకు తావివ్వొద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.ఫీల్డ్ స్థాయి సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి**

**ప్రతి వివరాన్ని పలుమార్లు క్రాస్‌చెక్ చేసిన తర్వాతే కన్ఫర్మ్ చేయాలి**

**రీసర్వే డేటా ఎంట్రీపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం కలెక్టరేట్ ఆగస్టు 28: (ప్రభాతవార్త)** కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో చేపడుతున్న రీసర్వేలో భాగంగా డేటా ఎంట్రీ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం భగత్‌వీడు గ్రామ రీసర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ విధానంపై సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, సంబంధిత సిబ్బందికి జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఫీల్డ్ స్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. భగత్‌వీడు గ్రామంలోని మొత్తం భూమికి సంబంధించిన వివరాలను టీమ్‌ల వారీగా క్రమబద్ధంగా నమోదు చేయాలని తెలిపారు. ముందుగా ప్రీరీసర్వే డేటాను నమోదు చేసి, అనంతరం రీసర్వే డేటాను ఎంటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. రెండు దశల డేటాను క్షుణ్ణంగా క్రాస్‌చెక్ చేసిన అనంతరం మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. డేటా ఎంట్రీ లాగిన్‌ను కేవలం డేటా నమోదు కోసం మాత్రమే వినియోగించాలని, ఫ్రీజింగ్, కన్ఫర్మేషన్ ఆప్షన్లు తహసీల్దార్ లాగిన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. రీసర్వేకు ముందుగానే గ్రామ సరిహద్దులు, గ్రామ విస్తీర్ణం, శాఖల వారీగా ప్రభుత్వ భూముల వివరాలను పక్కాగా నిర్ధారించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బీ రోడ్లు, పీఆర్ రోడ్లు, అటవీ భూములు, వక్ఫ్, ఎండోమెంట్ భూములు, కోర్టు కేసులకు సంబంధించిన భూముల వివరాలను ముందుగానే నమోదుచేయాలని సూచించారు. ఈ వివరాలన్నీ రీసర్వే డేటా ఎంట్రీకి ముందే పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రీసర్వే అనంతరం లభించిన వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టాదారు పాస్‌బుక్ (పి పి బి) ఉన్న ఆక్యుపెన్సీ, పి పి బి లేని ఆక్యుపెన్సీ వివరాలను విడివిడిగా నమోదు చేయాలని తెలిపారు. రీసర్వే అనంతరం ఏదైనా ప్రభుత్వ భూమి విస్తీర్ణంలో మార్పు గుర్తించినట్లయితే, నిబంధనల ప్రకారం అవసరమైన సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డేటా ఎంట్రీలో అప్రమత్తంగా ఉండాలని, ఒక్క తప్పు నమోదైనా భవిష్యత్తులో పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి వివరాన్ని కనీసం పలుమార్లు క్రాస్‌చెక్ చేసిన తర్వాతే కన్ఫర్మ్ చేయాలని సూచించారు. ఎకరాలు, గుంటల వివరాలను నమోదు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గుంటల కొలత 40 కు మించకుండా చూసుకోవాలని తెలిపారు. 40 గుంటలకు మించిన కొలతను తదుపరి ఎకరాగా పరిగణించే విధంగా వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. రీసర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా: పూర్తికావడానికి డేటా ఎంట్రీ అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నపాటి పొరపాటు లేదా నిర్లక్ష్యం కూడా భవిష్యత్తు లో తీవ్ర సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్‌లో గుర్తించిన సమస్యలు, వ్యత్యాసాలు, సందేహాలను తప్పనిసరిగా రికార్డు చేయాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించిన అనంతరం మాత్రమే డేటాను నిర్ధారించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దారు సైదులు, డిప్యూటీ తహసీల్దారు ఖాజా మొహిద్దీన్, ప్రధాన సర్వేయర్ మురళి, మండల సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సోదర, సోదరీమణుల ప్రేమ, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీక

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం కలెక్టరేట్ ఆగస్టు 28:(ప్రభాతవార్త)** సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, పరస్పర నమ్మకానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్‌లో బ్రహ్మకుమారీలు జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టి, మిఠాయి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం, ఆప్యాయతలను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు రాజయోగిని, బికె. అరుణ, బికె.గీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

వైరా టౌన్ ఆగస్టు 28 (ప్రభాతవార్త)



వైరా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా సోదరీమణులు తమ స్వగ్రామాలకు బయలుదేరడంతో స్థానిక ఆర్టీసీ బస్టాండ్లు తోపాటు ఆర్టీసీ బస్సులు సైతం రద్దీగా మారాయి. దాంతోపాటు రాఖీ దుకాణాలు స్వీట్ షాపులు ప్రత్యేక సందడిని నెలకొన్నాయి. అన్నా చెల్లి. అక్కా తమ్ముళ్ల అనుబందానికి రక్షగా వారి ఆప్యాయతకు రూపంగా రాఖీ పండుగ ప్రత్యేకతను చాటుకుంది. తరాలు మారినా తారతమ్యం లేకుండా. జరుపుకొనే ఈ పండుగను మహిళా సోదరీమణులు ప్రత్యేకతను చాటుకున్నారు. శ్రావణమాసంలో అత్యంత పవిత్ర మైన మూడో శుక్రవారం రావడంతో ప్రముఖ దేవాలయాలు నివాస గృహాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. వేరువేరు గ్రామాల నుండి తాను పుట్టిన గ్రామాలకు సోదరీమణుల రాకతో పట్టణ గ్రామీణ ప్రాంతాలు సందడిగా మారాయి. వరుస పండుగలు,సెలవులు కావడంతో సరిపడా బస్సులు లేక మహిళలు అవస్థలు పడ్డారు.రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాఖీల కొనుగోలు కేంద్రాలు కళకళలాడు తుండటంతో మహిళలు ఎంతో ఆసక్తిగా మహిళలు రాఖీలను అధిక మొత్తంలో కొనుగోలు చేశారు పట్టణాలలో పల్లెలలో పండగ వాతావరణం సందడిగా ముగిసింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:



పండితాపురం గ్రామానికి చెందిన నూతన జంటను శుక్రవారం మేకల మల్లిబాబు యాదవ్ అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. .కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చల్ల రాజు,బత్తుల వీరబాబు,మొగిలి శ్రీను,చల్ల మల్లయ్య, మంజల సాంబయ్య, గుండ్ల ఏసోబు, పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకుంటే బడికి తాళాలు

### బిల్లలు రాకా అప్పుల ఊబిలో కూరుకున్నాం



కారేపల్లి : ఆగస్టు 28 ప్రభాతవార్త

ప్రభుత్వ బడులలో మౌలిక వసతుల కల్పనకు మనఊరి మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని లేదంటే సెప్టెంబర్ 17న బడులకు తాళాలు వేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. దీనికి సంబంధించి శుక్రవారం మన ఊరు మనబడి పథకంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు, ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్ కు వినతిప్రతం అందజేశారు. పనులు పూర్తి చేసిన మూడేండ్లు అయినా బిల్లులు చెల్లించలేదని, అప్పులు చేసి పనులు చేయించామని వారు వినతిలో ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులతో మానసిక ఒత్తిడి గురై ఆత్మహత్యలే శరణ్యంగా మారిందన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం లోపు పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేనిచో పనులు చేసినా బిల్లలు రాని బడులకు గత్యంతరం లేక తాళాలు వేయటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం కాంట్రాక్టర్ల బాధలు తెలుసుకొని బిల్లలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీ.వసంతరావు, వీ.రామిరెడ్డి, గడిపర్తి వీరభద్రరావు, ఏసుబాబు, ఎన్.శ్రీనివాసరావు, రఘు పాల్గొన్నారు.

# కీసర నవోదయ విద్యాలయంలో రాఖీ వేడుకలు

పెద్దవూర ఆగస్టు 28 ప్రభాతవార్త



కీసర నవోదయ విద్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. . పలువురు విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడు తూ రాఖీపూర్ణిమ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. మన సనాతన ధర్మంలో ప్రతి పండుగ ఒక ప్రత్యేకతను కలిగి ఉందని, రాఖీ పూర్ణిమను కొన్ని యుగాలనుండి మనం జరుపుకుంటున్న పవిత్రమైన పండుగని,సోదర సోదరీమణులు పవిత్ర స్నేహ భావంతో,భక్తి శ్రద్ధలతో దేశమంతా జరుపుకుంటారని, జీవితాంతం ఒకరికొకరు తోడుగా వుండి రక్షణను అందిస్తానని ధీమా వ్యక్తం చేసి ధైర్యాన్ని అందించి ఆశీర్వదిస్తారని, దీనిని మొదట దేవేంద్రుడు శచీదేవి జరుపుకున్నారని, దేవతలకు, రాక్షసులకు యుద్ధం జరిగినపుడు దేవేంద్రుడు రాక్షసులతో ఓడిపోయి అమరావతిలో తలదాచుకున్న సందర్భంలో శ్రావణ పూర్ణిమారోజున పార్వతి పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాసూత్రాన్ని దేవేంద్రుని చేతికి కట్టి ధైర్యాన్ని అందిస్తుంది ఇంద్రాణి. ఆ తర్వాత దేవతలందరూ దేవేంద్రునికి రక్షా సూత్రాన్ని కట్టి దేవేంద్రుని ఉత్సాహ పరుస్తారు.. అపుడు దేవేంద్రుడు ఆత్మస్థైర్యంతో రాక్షసుల తో యుద్ధంచేసి గెలుపొందు తాడు. అప్పటినుండి రక్షాబంధన్ సమాజంలోని మగవారికి ఆత్మస్థైర్యా న్ని అందించడానికి స్త్రీలు రక్షాబంధన్ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. మహాభారత కాలంలో శ్రీకృష్ణుడు శిశుపాలుని సంహరించే సందర్భంలో చూపుడువేలుకు గాయమైనప్పుడు సోదరి ద్రౌపది తన చీర కొంగును చింపి శ్రీకృష్ణుని చూపుడు వేలుకు కడుతుంది. అపుడు శ్రీకృష్ణుడు నీకు ఆపత్కాలంలో అండగా వుండి రక్షిస్తానని వస్త్రాపహరణ సమయంలో రక్షిస్తాడు. అలెగ్జాండర్ భారతదేశంపై దండెత్తినపుడు అతని భార్య రుక్సానా పురుషోత్తముని చేతికి రాఖీ కట్టి భర్తను రక్షించుకుంటుంది. అలాగే బలిచక్రవర్తి తన తపస్సు ద్వారా విష్ణుమూర్తి తనదగ్గర పాతాళ లోకంలో ఉండేలా చేసుకున్నప్పుడు లక్ష్మీదేవి బలిచక్రవర్తికి రాఖీ కట్టి తన భర్తను వైకుంఠానికి తీసుకు పోతుందని మన పురాణాలు చెప్తున్నాయి. ప్రధానాచార్యులు కె.మాధవరావు వారి ప్రసంగంలో మాట్లాడుతూ విద్యార్థులంతా సమైక్యంగా ఉంటూ విద్యలో పోటీతత్వాన్ని, క్రమశిక్షణను, సమయపాలనను, పాటిస్తే లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని రాఖీ పూర్ణిమ సందర్భంగా సందేశాన్నిచ్చారు.

# తమ్ముడు మీద మమకారంతో విగ్రహానికి రాఖీ కట్టిన అక్క

వైరా రూరల్ ఆగస్టు 28 (ప్రభాతవార్త)



వైరా మండల పరిధిలోని ఉప్పలమడక గ్రామంలో కరోనా సమయంలో అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి అక్కిశెట్టి నాగేశ్వరరావు జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు గ్రామంలో కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తోబుట్టు అయిన అక్క రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరి సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి సంకేతంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తన తమ్ముడు విగ్రహానికి ప్రతి సంవత్సరం రాఖీ కట్టి స్వీట్లు పంపిణీ చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న సంఘటన విప్పలమడక లో వెలుగు చూసింది. వైరా మండలం విప్పలమడక గ్రామం లో అక్కిశెట్టి నాగేశ్వరరావు అనే వ్యక్తి కరోనాతో 2021 లో మృతి చెందాడు 2022 వ సంవత్సరంలో గ్రామంలో కుటుంబ సభ్యులు స్నేహితులందరూ కలిసి చనిపోయిన అక్కిశెట్టి నాగేశ్వరావు విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన సెంటర్ లో ఏర్పాటు చేశారు. నాగేశ్వరరావు జీవించి ఉన్న సమయంలో తన అక్క బండ్ల మణి, ఎంతో ఆప్యాయంగా ఉండేవారు ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి తమ ఆత్మీయ అనుబంధాన్ని పొందేవారు. తమ్ముడు కరోనా సమయంలో అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు స్నేహితులు కలిసి నాగేశ్వరరావు విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుండి నాగేశ్వరరావు అక్క బండ్ల మణి ప్రతి సంవత్సరము తమ్ముడు నాగేశ్వరరావు విగ్రహానికి పూల మాలవేసి తమ్ముడు చేతికి రాఖీ కట్టి తమ ఆత్మీయ అనుబంధం పంచుకోవడంతో కుటుంబ సభ్యులు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. మనిషి జీవించి లేకపోయినా విగ్రహాన్ని సైతం పూజించటాన్ని బంధువులు ప్రత్యేకంగా ఆమెను అభినందించారు.

# ఏన్కూరు గురుకులంలో 22 సీట్లు ఖాళీ.

### .విద్యార్థులకు మరో అవకాశం!

ఏన్కూరు,ఆగస్టు 28,ప్రభాతవార్త :

ఏన్కూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల..జూనియర్ కళాశాలలో మొత్తం 22 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ వేము రాజు తెలిపారు. ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వేము రాజు విలేఖరులతో మాట్లాడుతూ..ఖాళీ సీట్ల భర్తీకి అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.5వ తరగతిలో 8 సీట్లు ఖాళీ:5వ తరగతిలో మొత్తం 8 సీట్లు ఖాళీగా ఉండగా..బీసీ.ఏ కేటగిరీలో 4,బీసీ.బీ కేటగిరీలో 3, బీసీ.డీ కేటగిరీలో 1 సీ టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ వేము రాజు తెలిపారు. జూనియర్ కళాశాలలో 14 సీట్లు ఖాళీ : జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ.. సంవత్సరంలో ఎంపీసీ..బైపీసీ గ్రూపుల్లో కలిపి 14 సీట్లు ఖాళీగా ఉన్నాయి..ఇందులో ఎంపీసీ గ్రూపులో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 1 సీటు ఖాళీగా ఉంది.. బైపీసీ గ్రూపులో 13 సీట్లు : బైపీసీ గ్రూపులో ఎస్టీకి 2,బీసీ.డీకి 5,బీసీ.ఈకి 2,ఇతరులకు1..ఈడబ్ల్యూఎస్‌కు 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన వివరించారు.ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈనెల 31వ తేదీ సోమవారం ఉదయం 9: 00 గంటల నుంచి..మధ్యాహ్నం 12:00 గంటల వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో గు రుకుల బాలుర పాఠశాల..జూనియర్ కళాశాలలో హాజరు కావాలని సూచించారు.ఁ.

# ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్



ˉతిరుమలగిరి సాగర్ / ఆగష్టు 28( ప్రభాతవార్త ): ఆత్మీయ అనుబంధాల వేడు కరక్షాబంధన్ అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని మండలంలోని అల్వాల ప్రాథమికొన్నత పాఠశాలలో సర్పంచ్ నాంపల్లి లక్ష్మి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. సర్పంచ్ లక్ష్మి ,విద్యార్థినిలు, గ్రామ మహిళలు ,ఉపాధ్యాయునులు మ్మెల్యే జైవీర్ రెడ్డికి రాఖీలు కట్టి ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలకు రాఖీ పండుగ కానుకగా రెండు అదనపు గదులు నిర్మాణానికి శాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న చెల్లెళ్ళ అనుబంధం, ఆత్మీయ అనురాగలకు మారు పేరు రాఖీ పౌర్ణమి పండుగ అని, ఆడ పిల్లల రక్షణ, సంరక్షణకు ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇస్తామన్నారు.ఇది నిరంతర ప్రక్రియ కనుక ఏ ఒక్కరు కూడా ఇల్లు రాలేదని బాధ పడవద్దని అన్నారు . అల్వాల ప్రజల విజ్ఞప్తి కై అల్వాల్ చెరువు నింపిస్తామని హామీ ఇచ్చారు. అల్వాల, తెట్టెకుంట సంబంధించిన లిఫ్ట్ రిపేర్ చేపిస్తామని అన్నారు.అలాగే వర్షాభావం పరిస్థితులు అర్థం చేసుకొని వచ్చే ఎండాకాలం వరకు నీటి కొరత ఎక్కువగా ఉండే అవకాశం కనుకప్రతి ఒక్కరు నీటిని వృధాని అరికట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ లాలు నాయక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి , కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గడ్డం సాగర్ రెడ్డి,పల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రాంరెడ్డి ,మాజీ సర్పంచ్ పాపిరెడ్డి, ఉప సర్పంచ్ జటావత్ రమేష్ ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్ తదితరులు ఉన్నారు